సంత్ నిరంకారీ

సెప్టెంబర్ 2012

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

విడిప్రతి వెల రూ.10/-

SANT NIRANKAR

September 2012



SANT NIRANKARI TELUGU
సంత్ నిరంకారీ
ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

SEPTEMBER 2012 (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 15 **సంచిక : 9**

EDITOR
Dr. K. GOPALA KRISHNA
SUB-EDITOR
K. BIKSHAPATHY
PUBLISHER
SANT NIRANKARI MANDAL
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

C.L. GULATI
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Web site : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360

DTP & PRINTED AT
SRI LAKSHMI GRAPHICS
Chikkadpally, Hyderabad

Each Copy : Rs. 10/-

ANNUAL SUBSCRIPTION
India / Nepal - Rs. 80/-
THREE YEARS SUBSCRIPTION - RS. 200/-
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : ε15
America : $20 Canada / Austrila $ 25

LIFE SUBSCRIPTION
India / Nepal - Rs. 800/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : ε200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-

విషయసూచిక

సంపాదకీయం — కె.గోపాలకృష్ణ 2

శ్రీ గురువచనామృతం — సద్గురు బాబాజీ 3

1. వ్యాసాలు

మానవుడు మనుగడ — గ్రంథి సత్యనారాయణమూర్తి 12

మసూరి దివ్యజ్ఞానయాత్ర — నరసింహారాజు 15

జీవితం గురించి — జి.ఎం.రావు 16

కామము — వి. లక్ష్మీపతిరాజు 17

సత్యమార్గము — సి.వి.ఎస్.ఎన్. వర్మా 20

భగవంతునికి నైవేద్యం — రాజ్యలక్ష్మి.....21

సద్గురు చరణాలే భవసాగరం దాటించే నౌక — 'శివ' నిరంకారీ 22

2. గేయాలు, కవితలు

ఆధ్యాత్మిక గీతం — బడిపట్ల రత్నాకర్ 24

కవిత — లక్ష్మీశేఖర్ 24

కవిత — శ్రీవిద్య 25

3. బాలవేదిక

నమ్రత యొక్క శక్తి — కె.సుశీలారాణి 26

4. వార్తావిశేషాలు

తోటూర గ్రామం విశేషాలు — అప్పారావు 27

తునిలో మినీ సమాగం — గన్నెం రాజు 28

రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

సంతోషధనము

గోధన్ గజ్ ధన్ బాజ్ ధన్ ఔర్ రతన్ ధన్ ఖాన్
జబ్ ఆవే సంతోష్ ధన్ సబ్ ధన్ ధూరి సమాన్

పశువులు, పాడి పంటలు రత్నరాశులు ఎన్ని వున్నను సంతోషధనం ముందు సర్వసంపదలు ధూళి సమానము. సంతోషకరమైన జీవనం సాగించాలని అందరూ ఉవ్వీళ్లూరతారు. దానికోసం ఎన్నో పరుగులు పెడతారు. ప్రయత్నం చేస్తారు. సంతోషధనమున్న వారు తృష్ణ అనే నదీప్రవాహాన్ని సహజగతితో దాటుతూ ఆధ్యాత్మిక ఆనంద ఉద్యానవనంలో భ్రమణం చేస్తూ ఉంటాడు.

సంతోష వ్యక్తి గుణం – పచ్చడి మెతుకులు తింటూ చల్లని నీరు తాగును. ఇంకా సంతు తులసీదాసు వచనాల ప్రకారం ప్రభువు ఏ స్థితితో వుంచుతాడో, అందులో తృప్తిచెందు. భాగవతంలో చెప్పినటుల దేశకాల పరిస్థితుల బట్టి లభించిన వస్తువులతో సంతృప్తి చెందాలి. ఒక తత్వవేత్త ఏపిస్ టేరస్ చెప్పిన ప్రకారం – ఏది జరిగినా నేను సంతృప్తి చెందుతాను. ఎందుకనగా 'భగవంతుని సంకల్పం నా సంకల్పం కంటే శ్రేష్ఠమైనదని భావిస్తాను"

సంతోషధనాన్నిచ్చే వృక్షం చేదుగా వుండొచ్చు. కాని దాని ఫలాలు ఎల్లప్పుడు మధురంగానే ఉంటాయి. సంతోషమే సదా లాభాన్ని కల్గిస్తుంది. పరిస్థితుల ప్రభావం అప్పుడప్పుడు మనలను సంతోష ధనాన్నుంచి దూరం చేస్తుంది. అట్టి విషమ పరిస్థితులలోనూ సంతోష రూపమైన అమృతం వలన సంతృప్తి, సుఖము, శాంతి ద్వారాలు తెరువబడతాయి. పచ్చని కండ్లజోడు ధరిస్తే లోకమంతా పచ్చగా కనబడునటుల ఆవిధంగానే సంతోషమనే శ్రేష్ఠధనాన్ని స్వీకరించిన ఎడల జగత్తంతా ఆనంద స్వరూపంగా అవుతుంది.

ఆధ్యాత్మిక రంగంలో 'నామరత్న ధనం పొందాను' అనేది అన్నిటికన్నా గొప్పదైనప్పుడు భౌతిక వస్తువులను సంగ్రహించి మన నౌకలో రాళ్ళు ఎవరు పోగుచేస్తారు? ఇతరులు ధన-సంపదలపై దృష్టిపెట్టి సామ, దాన, భేద, దండోపాయములతో చేజిక్కించు కోవచ్చు. పరిణామం చాలా ఘోరమౌతుంది. అందుచేత యథాప్రాప్తంగా లభించిన ధన సంపదే లాభదాయక మౌతుంది.

గొప్ప వ్యక్తిగా మనగలగాలంటే సంతోషంగా జీవించడం చాలా ముఖ్యమని నమ్మండి. జీవన నౌకని బౌతిక పదార్థాలనే రాళ్ళు రప్పలతో భారంగా సాగించడం ఎంతవరకు సమంజసం.

డా॥ విజయశర్మా సౌజన్యంతో...

– కె. గోపాలకృష్ణ

శ్రీ గురువచనామృతం

– సద్గురు నిరంకారీ బాబాజీ



(2012 మే 13 ఆదివారం నాడు ఉత్తరాఖండ్‌లోని అల్‌మోడాలో ఏర్పాటు చేయబడి నటువంటి సువిశాల సత్సంగంలో పాల్గొనిన మానవ పరివారమును ఉద్దేశిస్తూ సద్గురు బాబా హరదేవ్ సింగ్‌జీ మహారాజ్‌గారు ఇలా ప్రవచించారు –

సంత్ జనులారా! ప్రేమతో అనుడి! ధన్ నిరంకార్ జీ!

సాధు సజ్జనులారా, కొన్ని సంవత్సరాల తరువాత మళ్లీ ఇక్కడికి వచ్చే అవకాశం లభించింది. ప్రేమ, సద్భావనలతో మీరంతా చక్కని వాతావరణాన్ని ఇక్కడ స్థాపించారు. చాలా అరుదైన, దుర్లభమైన వాతావరణంలో మన ఈ ఘడియలు, క్షణములు గడుస్తున్నాయి. సమాజంలో ఎక్కడ చూసినా ఆహాకారమే వినబడుతుంది. ప్రేమానురాగాలు ఎక్కడ కూడా వినబడవు. ఈ ప్రభు పరమాత్మ యొక్క మహిమను గానం చేసినపుడు ఈ భగవంతుని పట్ల భక్తి భావం ప్రకటమవుతుంది. మానవుని పట్ల సద్భావన గల హృదయమే భగవంతుని పట్ల నిజమైన ప్రేమగలవారు

కాగల్గుతారు. ఇలాంటి భావాలనే ఈరోజు హృదయాలలో నింపుకొని ఇక్కడ అందరూ పాటలు, కవితలు, వ్యాఖ్యానాల రూపాలలో ప్రకటించారు. మహాత్ముల యొక్క ఉపదేశాలు, ఆదేశాలు, నిర్దేశాలు కేవలం మానవ మాత్రునికే లభించిన ఈ విలువైన జన్మను సార్థకం చేసుకోవటానికే." హే! మానవా! నీకు లభించిన ఈ సమయమును దుర్వినియోగం చేయకు, సద్వినియోగం చేసుకో" ఈ మానవ జీవనం మీకు లభించింది. దీన్ని పశువులవలె జీవించకు –

"నిద్రా, భోజనం, భోగం, భయం, నరపశువులలో సమానం,
జ్ఞానం లేక నరుడు పశువు, నరునికి అధికంగా ఉన్నది జ్ఞానం"

కాని నువ్వు పశువు వలె జీవిస్తున్నావు. వాటికన్నా చాలా నీచంగా ప్రవర్తిస్తున్నావు. నీకు చాలా ఉన్నతమైన మానవ జన్మ లభించింది. భగవంతుడు నీకు ప్రసాదించాడు. కాని నువ్వు దాని విలువను కాపాడలేకపోతున్నావు. నువ్వు దానికి న్యాయం చేయగలిగావా? అందువలననే మహాపురుషులు అందరిని ఈ దిశగా ముందుకు నడిపిస్తున్నారు. వారు ఏ ప్రాంతం వారైనా కానివ్వండి, పర్వత ప్రాంతం వారైనా సరే, ఎడారి ప్రాంతం వారైనా సరే, జపానువారు, చైనావారు, ఆస్ట్రేలియా వారు, ఇంగ్లాండు వారు ఇలా ఎవరైనా కానివ్వండి. ఏ ప్రాంతంలో నివసిస్తున్న వారైనా కానివ్వండి అందరినీ ఉన్నతం వైపుకు నడిపిస్తున్నారు. అమెరికా, యూరప్, మధ్య తూర్పు ఇలా ఇలా చాలా దూర దేశాలవారైన అందరూ ఏదో ఒక దేశం యొక్క మానవులే కదా! ఒక దేశం వారు మానవులైతే, మరో దేశం వారు మానవులు కాదా? అందరూ కూడా మానవులే. కాని ఈ విషయం మానవుడు గ్రహించలేకపోతున్నాడు. భగవంతుడు ఒక విలువైన, మహత్వపూర్వకమైన జన్మను మనందరికి ప్రసాదించాడు. ఈ జన్మ విలువను గురించి ఇలా అన్నారు–

"అవర్ జోని తేరీ పనిహారి,
ఇస్‌ధరితి మహి తేరి సిఖదారీ"

ఈ ఇతర జన్మలన్ని కూడా నీకు సేవ చేయడానికి ఉన్నాయి. ఈ ధరణిలో నీకు మాత్రమే విలువ ఉన్నది. ఇతర యోనులకన్నా మానవ యోనియే మహా విలువైనది. కాని మానవుడు ఈ జన్మకు కళంకం తెస్తున్నాడు. మానవుని ప్రవర్తన వలన ధర్మం కూడా అపఖ్యాతి పాలవుతుంది. మతములను నమ్ముువారు కూడా మానవుణ్ణి సేవకులుగా మార్చవలసి యున్నప్పటికి రాక్షసులుగా మారుస్తున్నారు. మానవుని హృదయంలో ఈర్ష్య, వైరం బీజాలు నాటుచున్నారు. మతం పేరు మీద మానవుల మధ్య అడ్డుగోడలను నిర్మిస్తున్నారు. హృదయాలలో వైరబీజాలు నాటుకు పోతున్నారు. నిర్దయులుగా ప్రవర్తిస్తూ నరకండి, చంపండి, కాల్చండి అని నేర్పుతున్నారు. కాబట్టి ఈ విధంగా మనం గమనిస్తే ధర్మం దారితప్పి పోయింది. ధార్మికులు దారి తప్పినారు. వీరు మనకెట్లా దారి చూపిస్తారు? మతమే నేడు ఈ విధంగా బోధ చేస్తుంది. మానవున్ని పశువుగా, రాక్షసునిగా, నిర్దయునిగా, కఠోరునిగా, కర్కశునిగా తయారుచేస్తుంది. మతం యొక్క పరిభాషా మతం యొక్క చిహ్నం గురించి ఇలా అన్నారు–

"పరహితమే పరమ ధర్మం పరపీడనమే పరమ అధర్మం"

మానవుడు నేడు పరహితమును మాని పరులను పీడించడం ప్రారంభించాడు. వినాశకరమైన మార్గమును మతంబోధించడం ప్రారంభించింది నేడు.

అందుకే మహాత్ములు నిజమైన మతం మానవ హితమును బోధించుటయేనని చెబుతున్నారు. మానవ హితమైన గుణమున్నదే నిజమైన మతం. గుణం లేకపోతే అది కేవలం నామమాత్రపు మతమే అవుతుంది. కాబట్టి మనం మనలను ఎవరు గమ్యం వరకు తీసుకొని పోతారు. ఎవరు మానవ విలువలను మనలో నింపుతారు. ఎవరు మనకుప్రేమను నేర్పుతారు అని తెలుసుకోవల్సిన అవసరం ఉంది. మహాత్ములు మనకు పదే పదే ఈ విషయాలను బోధిస్తున్నారు. మనలను నిజమైన ధార్మికులుగా ఎవరు మారుస్తారు. ఎవరు మనలో సత్యమును నింపుతారు. ఎవరు మన జీవితకాలంలో మన ఆత్మోద్ధరణ గావిస్తారు. ఇలాంటి విషయాలను నేడు మనం గ్రహించవలసిన అవసరం ఉంది. ప్రేమతో జీవించడం మనకు అలవాటైతే అదే మనకు హితకారి అవుతుంది. అదేమనకు వరం అవుతుంది. ఇలాంటి వారి సాంగత్యం మనం చేయాలి. ఇది మానవునికి చాలా ముఖ్యం –

"కబీర్ సంగత్ కరియే సాద్‌కి కరైని ర్భాహు
సాకత్ సంగ్ నకీ జియే జాతె హోఈ బినాహు
కబీర్ సాధుకి సంగతి రహఉ జఉకి భూసి భాఉ
హో న హోరు సో హో ఈ హై సాకత్ సంగి న జాఉ

శబరికి 9 విదాల భక్తిని గురించి చెబుతూ మొదటి "భక్తి సజ్జనుల సాంగత్యం అని చెప్పటం జరిగింది. ఇది చాలా ముఖ్యం. ఎవరు మనకు మర్మమును తెలుపుతారో, సారమును తెలుపుతారో, ఎవరు భ్రమల నుండి బయటకు తీస్తారో, సత్యముతో ఏకం చేస్తారో, వారే నిజమైన సాధులు. వారితోనే సాంగత్యం చేయాలి. వారే మనలను దాటిస్తారు. కాని మనకు చాలా మంది ముంచేవారే. భ్రమలలో పడవేసే వారే ఎక్కువగా లభిస్తారు. భ్రమల నుండి బయటకు వీరేం తీస్తారు? మరింత మనలను భ్రమలలోనికి నెడతారు. ఒక గొలుసు బంధం, మరో గొలుసు బంధం. ఇలా మరింతగా మనలను బంధాలతో బంధిస్తారు. ఇట్లా మనం భ్రమలతోనే దీవించవలసి వస్తుంది. ఈ భ్రమలు జ్ఞానం లేకుండా నశించడానికి వీలులేదు. ఇవి జ్ఞానంలోనే పోతాయి. ప్రకాశం రాకుండా అంధకారం పోయే వీలులేదు. భ్రమలే తొలగకున్న బంధనాలు పోయే వీలు లేనేలేదు. అందుకే మహాత్ములు ఒక క్రియను చెబుతారు. ప్రథమంగా విత్తనము. విత్తనంతో చెరుకు, చెరుకుతో బెల్లం, చెరుకుతో చెక్కర, నేరుగా చక్కెర, బెల్లం ఎలా తయారవుతుంది? కావున మహాత్ములు, మహాపురుషులు ప్రప్రథమంగా బ్రహ్మజ్ఞానుల సాంగత్యం చేసి జ్ఞానజ్యోతిని వెలిగించుకోవాలి. జ్ఞాన జ్యోతి వెలిగితే మనలోని భ్రమలు నాశనం అవుతాయి. భ్రమలు తొలగితే మన బంధనాలు విడిపోతాయి. బంధనాలు తెగిపోయాయా ఇక మనం మన నిజమైన అస్థిత్వంలో స్థితమవుతాము.

ఉట్ ఫరీదా సుతేయా దునియా భాలణ్ జా
మత్ కోయి థీవె భక్షేయా, తూవి భక్షేయాజా"

మనలను ఇహ పరలోకాల నుండి సంస్కరించి రెండు లోకాలను సఫలం చేయగలిగే విధానమును ప్రసాదించు మహానుభావులను వెదికి వారితో సత్సంగం, సహవాసం చేయాలి. మహాత్ములు, మహాపురుషులు నేడు ఇలాంటి సందేశాన్నే ఇస్తున్నారు. యే భాషలో ఇచ్చినా ఒకటే సందేశమును ఇస్తున్నారు. అది కుమాఉని భాషకావచ్చు. హిందీ, పంజాబీ భాష కావచ్చు. కవిత, పాట, ఉపన్యాసం ఇలా ఏ ప్రక్రియలో చెప్పినా సందేశం మాత్రం ఒక్కటే. ఈ నిరాకార పరమాత్మ, అకాల పురుషుడు, అనంత నామాలు కలవాడైన వానిని తెలుసుకోవాలి. అప్పుడే మనందరం వాస్తవికత్వంలో

జీవించగల్గుతాము. లేని యెడల భ్రమలలోనే మన ఈ కాలమును గడిపివేస్తాము. తిరిగి ఈ అవకాశం లభించదు. చేజేతులా మంచి సమయమును జార విడుచు కుంటాము–

"పహుడి ఛుడికి ఫిరిహోతి నా ఆవై అహిలా జనముగ వాహిఆ"

ఈ సమయమును జారవిడుచుకుంటే ఓ మానమా! నష్టపోయినట్లే. బ్రతుకంతా అంధకారంలోనే గడిపావు. ఈ అమూల్యమైన సమయమును, శ్వాసలను అంధకారంలో గడిపావు. బంధనాలలో భ్రమలలోనే గడిపావు. కాని జీవితమును జీవించే విధానమును నేర్వనే లేదు. ఆత్మ తన మూలమైనటువంటి పరమాత్మను ఎరుగకపోతే ఈ బంధనము వీడదు. తెగదు., ఈ జనన–మరణం తప్పదు.

"కరణ్ కరీం నజాతో – కర్తా తిల్ పీడే జీవు ఘుణియా
జమి జమి మరై మరై ఫిర్ జమై ।
బహుత్ సజాయి పహిఆ దేసి లమై ॥"

కావున భ్రమ వీడకున్న ఆత్మ ఈ జనన మరణము నుండి విడిపడదు. శరీరమును దాల్చుతుంటే ఉంటుంది. ఇలా దీనికి మోక్షం లభించదు. ఈవిధంగా ఆత్మోద్ధరణతో పాటు ఈ ఇహలోక మాత్రను కూడా సఫలం చేసుకోవాలి. ఎలా జీవిస్తే ఈ జీవనం సఫలం అవుతుందో అలా జీవించే విదానాన్ని గురించి కూడా మహాత్ములు మనకు బోధిస్తున్నారు. జీవించడమంటే జీవితంలా ఉండాలి. అలా జీవించాలి. అలాంటి జీవితమునకే విలువ ఉంటుంది. అట్లా జీవించిన వారే కీర్తిమంతులవుతారు. అలాంటివారికి ఉన్నతమైన స్థానం లభిస్తుంది. చరిత్రలో వారికి స్థానం ఉంది. వారి గురించిన ప్రస్తావన ఉంటుంది. అందుకే మహాత్ములు అలాంటి వారిని అనుసరించాలని, అనుకరించాలని సూచిస్తున్నారు. అలాంటి జీవితాలే జీవితాలవుతాయి. లేదా దిక్కారములే మిగులుతాయి. ఇలాంటి బ్రతుకులు ఈ భూమికే భారమని చెబుతారు. ఇది కేవలం జీవచ్ఛవాలు మాత్రమే. కేవలం గుండెల శ్వాసలు నడవటం, శరీరాలు తిరగటం మాత్రమే జీవితాలు కావు. వీటిని మాత్రమే బ్రతుకులు అనరు.

"మిరతక్ కహి ఆఈ నానకా జిహ ప్రీతి నహి భగవంత్"

అలాంటి మనిషిని జీవించి ఉన్నాడని అనుకోకు. అతను చచ్చిపోయి ఉన్నాడు. ఎందుకంటే అతనిలో ప్రేమ లేదు. మనిషిలా బ్రతకడం అతనికి రానే లేదు., అతను నేర్వనేలేదు.

మనసుకు ప్రకాశం అందాలి. భావాలకు అందం అబ్బాలి. జీవితపు కదలికలకు వయ్యారం రావాలి. సింగారం సిద్ధించాలి. వ్యవహారం బాగుంటే ప్రేమతో జీవించటం వస్తుంది. వైరమును విడవటం అలవడుతుంది., పడి ఉన్న వారిని పైకి లేపటం అలవడుతుంది. లేదంటే ఇతరులను క్రింద పడదోయటమే పనిగా ఉంటుంది. గాయాలకు మందుపెట్టటం, గాయాలను మాన్పటం సాధువుల పని. గాయపరచటం వీరి పనిగాదు. సాధులు ఇతరులకు కూడా మంచి నడవడినిస్తారు. విధానమును బోధిస్తారు. వీరి బోధనలను అనుసరించువారు, అనుకరించువారు కేవలం మంచి మానవులు మాత్రమే కాదు దేవత లవుతారు. దేవతలు మాత్రమే కాదు, ప్రభు స్వరూపు లవుతారు –

"గంగాకే సంగ్ సలితా బిగరి
సోసలితా గంగా హోయి నిబరి
చందన్ కై సంగ్ తరవరు బిగిరిఓ
సోతరువరు చందన్ హోయి నిబరిఓ"

ఒక కాలువ గంగానదితో సంగమం కావటం వలన అది కూడా గంగానది రూపమును దాల్చుతుంది. అలాగే ఒక చెట్టు చందనంతో సహజీవనం చేయటం వలన అది కూడా చందనంగా మారిపోతుంది. పారసమణితో తాకడం వలన ఇనుము కూడా బంగారం అవుతుంది. అలాగే మానవుడు సాధుపురుషుల సాంగత్యం చేయటం వలన కేవలం సాధువులగానే కాక శ్రీరాముని స్థానం వారికి లభిస్తుందని కబీర్ చెబుతున్నారు.

"బ్రహమ్ జ్ఞానికా సగల్ ఆకారు
బ్రహమగాని ఆపి నిరంకారు"

ఈవిధంగా రాముని అవస్థ వారికి ప్రాప్తిస్తుందని మహాత్ములు చెబుతున్నారు. ఎవరు జాగృతమును పొందారో వారికి ఈ స్థితి లభిస్తుంది. ఇలాంటి స్థితి అందరికి ప్రాప్తించాలని మహాపురుషులు కోరుకుంటారు.

కాబట్టి మహాత్ములు ఈ సందేశాన్ని ప్రతి మానవునికి అందిస్తున్నారు. మనందరం మన జీవితాలను చీకటిపాలు చేసుకోవద్దు. వృధాపరుచుకోకూడదు. మనం ప్రేమ పూర్వకంగా జీవించాలి. వైరభావం వదలాలి. మత జాతి అహంకారం ప్రదర్శించొద్దు. భేద భావం చూపొద్దు. ప్రేమగా వ్యవహరించాలి. ప్రేమగా జీవించాలి. ప్రేమకు ఎంత విలువ ఉన్నదో కొద్దిసేపు ముందు మనమంతా విన్నాము.

"ఎవరు ప్రేమను కలిగి ఉంటారో వారే ప్రభువును పొందుతారు" లేదా

"ప్రేమతో ప్రకటమయింది నేను పొందాను"

Love is God (ప్రేమే దైవం)loving is living "ప్రేమించటమే జీవించటం" పగలతో జీవించువారు అలజడినే సృష్టించారు. అలజడినే సృష్టిస్తున్నారు. తద్వారా భువిని నరకంగా మారుస్తున్నాను. ఒకరంటే ఒకరికి పడదు. ఒక జాతి వారికి మరోజాతి అంటే గిట్టదు. రాముడు కాదు అల్లా అనాలని, పగ, ఒక అవతార పురుషుని నమ్ముతుంటే మరోవానికి పగ ఒక ధర్మమంటే మరో వారికి పగ, ఒక పుణ్యస్థానం దర్శిస్తే మరో వానికి ఈర్ష్య ఇలా నా భాషను మాట్లాడడని, నాలాంటి దుస్తులు ధరించడని ఇలా అనేక రకాలుగా ఈర్ష్యా, వైరం నింపుకొని ఒకరిపై ఒకరు పగను పెంచుకుంటున్నారు.

"పోతి పడ్ పడ్ జగముఆ పండిత్ భయాన కోయి ధాయి అక్షర్ ప్రేమకే పడే సో పండిత్ హోయ్"

గ్రంథాలు చదివి తనను తాను పండితునిగా భావిస్తున్నాడు. ఉన్నతమైన కులంలో పుట్టి నేనే ఉన్నతుడనని భావిస్తున్నాడు. పండితునిగా భావిస్తున్నాడు.

ఊంచే కుల్‌కా జన్మయా కర్ని ఊంచ్ నహోయ్"

ఎవరు జాగరూకులైనారో, ఎవరు సత్యం వైపుకు సాగినారో, ఎవరు మానవీయ గుణములతో నిండినారో, ఎవరు ప్రేమ, కరుణ, దయా ఆది భావాలతో యుక్తమైనారో అలాంటి వారే నిజంగా ఉన్నతమైన కులస్తులు. పుట్టుకతో ఎవరూ ఉన్నతంగా, నీచంగా పుట్టరు. మానవుడు తన యొక్క అవస్థల చేతనే ఉన్నతంగా గాని, నీచంగా గాని నిర్ణయింపబడుతాడు. పరులతో వైరం నెరపువాడు ఉన్నతుడు కాజాలడు. వారు చాలా నీచులు. వారి స్థానం నీచమైనది. వినమ్రంగా ఉండాలని మహాత్ములు చెబుతున్నారు. వినమ్రంగా ఉండువారే ఉన్నతులవుతారు. అహంకారమును ప్రదర్శించువారు చాలా నీచస్థానంలో ఉంచబడుతారు. ఇతర యేకారణములచేత కూడా మానవుడు ఉన్నతుడు కాలేడు. విద్యచేత గాని, ధనముచేత గాని, ఇంకా ఈ భౌతిక పదార్థాల వల్ల గాని, పదవుల వల్లగాని, శారీరక శక్తుల వల్లగాని లేదా విశేష కులంలో, సంస్కృతిలో జన్మించడం వల్లగాని మనిషి ఉన్నతుడు అనిపించుకోలేడు. ఎవరి భావాలు, ఆలోచనలు ఉన్నతంగా ఉంటాయో వారే ఉన్నతులు కాగల్గుతారని మహాత్ములు స్పష్టంగా చెప్పియున్నారు. ధార్మిక గ్రంథాలలో, వేదాలలో, శాస్త్రాలలో గురువు-అవతార పురుషుల యొక్క బోధనలలో కూడా ఉన్నతులుగా ఇదే విధానము కావటానికి చెప్పబడి ఉన్నది. ధనము, బలము, అధికారముల అహంకారము చేయటం వలన మానవుడు ఉన్నతుడు కాలేడు. ఉన్నతుడవు కావాలంటే హనుమంతుని వలె వినమ్రుడవు కావాలి.

"ఆపస్ కఉ జో జాన్తై నీచా
సోఉ గనియే సభ్ తే ఊంచా" అని చెప్పబడి ఉంది. ఎవరు తనను తాను నీచంగా పరిగణిస్తారో వారే ఉన్నతులు. ఉన్నతుల పరిధిలోకి వస్తారు. కాని నేడు

సమాజం యొక్క స్థితి దీనికి భిన్నంగా ఉన్నది. ఎదుటివారిని నీచదృష్టితో చూస్తుందీ లోకం. ఇతరులను దూషించే యే చిన్న అవకాశమును కూడా చేయి జార్చుకోదు. ఒక భర్త తన భార్యతో "త్వరగా భోజనం పెట్టు ఆలస్యం అవుతుంది. నాలుగు గంటలకు కుక్కల పరుగు పందెం ఉంది. వెళ్ళాలి" అన్నాడు. అవతలి నుండి భార్య "సరిగ్గా నడవటమే రాదు గాని కుక్కల పరుగు పందెంలో పాల్గొనబోతున్నాడు" అని అన్నది. నిజానికి అతడు కుక్కల పరుగు పందెం చూడటానికి వెళ్ళుచున్నాడు. కాని భార్య తనను కుక్కగా పరిగణించి పందెంలో పాల్గొనబోతున్నాడని చెప్పకనే చెబుతుంది. ఇలా ప్రతి వారు యేదో ఒక వంకగా తనకు దొరికిన అవకాశాన్ని ఉపయోగించి ఇతరతులను నీచంగా చూస్తున్నారు. మహాత్ములు ఇలా అంటున్నారు–

"హర్‌జీ అహంకార్ న భావఈ"

హరికి అహంకారం నచ్చదు. అయినా మనం జాతి అహంకారమును ప్రదర్శించి శ్రీహరి దృష్టిలో చాలా ఉన్నతులముగా భావిస్తాము. మేము చాలా పెద్ద పాఠకులము, పండితులము. ఇతరులు చాలా నీచులు, మూర్ఖులుగా భావిస్తాము. ఈ విధంగా చేస్తూ శ్రీహరిని సంతోషపెట్టడానికి చాలా ప్రయత్నం చేస్తున్నాము. దీపం వెలిగించి, ధూపం చూపించినంత మాత్రాన హరి సంతషిస్తాడా? తీర్థయాత్రలు, పఠనం, జపం, తపం చేసి భగవంతుని సంతోషపెడతాతమా? కాని ఈ విధంగా భగవంతుడు సంతోషపడడని మహాత్ములు చెబుతున్నారు. శ్రీహరికి అహంకారం నచ్చదు. కావున–

"జాతికా గరబు నకరీ మూరఖ్‌గవారా
ఇస్ గరబ్‌తె చలహి బహుత్ వికారా"

అహమును త్యజించు. జాతి అభిమానమును విడువుము. ధన అహంకారం విడిచిపెట్టు.

కబీర్ గరబు నకీజియె రంకున హసియే కోయి
అజహు సు నాఉ సముంద్ర మహి కిఆ జాన కియాహోయి

పేదవాన్ని చూసి నవ్వకు. వారిని దూత్కరించకు. వారి స్థితిని చూసి ఆనందపడకు. యేది యెప్పుడు యెలా మారుతుందో ఎవరికి తెలియదు. నేడు మనం నిరంతరం చూస్తూనే ఉన్నాము, "నేను స్టాక్ ఎక్స్చెంజ్‌లో షేర్‌లు పెట్టాను. మార్కెట్ బాగా పెరుగుతుంది. నేను కోటీశ్వరుణ్ణి అవుతాను" అని కలలు కనేవారున్నారు. ఉదయం లేచి చూసేసరికి మొదటి వార్త షేర్ మార్కెట్ పతనం అయ్యింది అనేదే ప్రథమంగా వార్తలలో వినబుడతుంది. అప్పుడు మనిషి ఆలోచిస్తూ, "ఇప్పుడు నేను ఏం చేసేది? అప్పులు చేసి షేర్‌లు కొన్నాము. ఆత్మహత్య చేసుకోనా?" కాబట్టి నిమిషంలో పరిస్థితులు మారిపోతాయి. ఎక్కడిది ఎక్కడికో వెళ్లిపోతుంది. అందుకే–

"జో నిర్ధన్ సర్ధన్ పె జాయె ఆగె బైఠా పీఠ్ ఫిరాఏ"

పేదవాన్ని చూడగానే ముఖం తిప్పుకుంటున్నారు ధనవంతులు. ఎంత అహంకారం? వారి ముఖం కూడా చూడటం లేదు. వీడెక్కడికి వచ్చాడురా బాబు. వీడి దగ్గర చిల్లి గవ్వ లేదు. నాదగ్గరకు వచ్చాడేంటి? అని తనముఖమును తిప్పుకుంటారు.

"కబీర్ గరబు న కీజియె దేహి దేఖి సురంగ్
ఆజ్‌కాలి తజి జాహుగె జిఉ కాంచురి భుయంగ్"

అని మహా పురుషులు చెబుతున్నారు. శరీరంపై అహంకారమేల? ఇది చిరకాలం ఉండదు. ఒక పాము తన శరీర కుబుసమును వదిలిపెట్టునట్లు మనం కూడా దీన్ని ఇక్కడే ఒకరోజు వదిలి పెట్టవలసినదే. ఇలా చెబుతున్నారు–

కబీర్ గరబు న కీజియె ఊంచా దేఖి అవాసు

ఆజ్ కాల్హి భుఈ లేట్‌నా ఊపరి జామై ఘాసు

కబీర్‌దాసు, నేను చాలా పెద్ద భవనంలో నివాస ముంటున్నాను. నువ్వు చిన్నపాటి గుడిసెలో ఉంటావు. అని ఎవ్వరిపైన అహంకార భావం చూపకమని చెబుతున్నాడు. నువ్వు ఈ రోజు ఒకరిని తిరస్కరిస్తున్నావు. కాని నువ్వు రేపు ఎక్కడుంటావు? నీ ఈ భవనం ఏమవుతుంది? నీ ఈ దేహం బూడిదవుతుంది. కాల్చివేయబడుతుంది. నీ ఈ దేహం బూడిదైన తరువాత లోకులు కాలితో తొక్కుతు నడుస్తారు. నువ్వేమో ఈ రోజు అహంకార పడుతున్నావు. నీకున్నవన్ని యెల్ల కాలం నీవికావు. ఇలా మహానుభావులు అనేక విధాలుగా మనకు నచ్చచెబుతున్నారు.

ఎంత మోహభరితంగా ఉన్నాయి నీ కళ్లు. అని ఫరీద్ అంటున్నాడు. ఎంత చక్కని కళ్లు. అందమైన కళ్లు. నన్ను ఆకర్షిస్తున్నాయి. ఈ కళ్లకు కాటుక, కూడా తగదు. ఇలాంటి అందమైన కళ్లు నేడు చూడు. గుంతలు పడి కేవలం ఒక అందహీనమైన కళేబరంగా పడిపోయి ఉన్నాయి. దిక్కులేనిదై పడి ఉన్నాయి. దిక్కులేనివై పడి ఉన్నాయి. గద్దలు పొడిచి తింటున్నాయి. వాటిలో పిచ్చుకలు పిల్లలను పెడుతున్నాయి. ఎంత అద్భుతమైన దృశ్యాన్ని పరీదు ఆవిష్కరించారు. అందం అవసరం లేదని కాదు. అందం యొక్క ఆరాధన చేయకూడదని కాదు. భగవంతుని సృష్టి కావున గౌరవించాలి. కాని అహంకారం చేయరాదు. అందంపై, బలంపై, ధనంపై, అధికారంపై, జాతిపై మతంపై అహం తగదు.

దాసుడు ప్రారంభంలో చెప్పినట్లు మనుష్యులను ప్రేమించినపుడే భగవంతుణ్ణి ప్రేమించినట్లవుతుంది. నరులను ప్రేమించకుండా నేను భగవంతునితో ప్రేమను కలిగి ఉన్నాను అని ఎవరు కూడా అనలేరు. కావున ఓ మానవా! నువ్వు ఈ జన్మ విలువను గ్రహించు. మానవ విలువలతో జీవించి, ఈ భువికి నీవొక వరంగా అవతరించు. అలా జీవించిన నాడు స్వర్గాన్ని ఆవిష్కరించడంలో నీయొక్క భాగస్వామ్యం ఉంటుంది. సమాజంలో కూడ స్వచ్ఛత వస్తుంది. సంఘంలోని దుష్కృత్యాలు కూడా సమాప్తమవుతాయి. ఈవిధంగా సమాజం కూడా బాగుపడుతుంది. నువ్వు మంచి వాడవవుతే నిన్ను మంచివానిగా మార్చనవసరం ఎవరికి ఉండదు. ఈ స్థితి ఉన్నతమైనదిగా మారితె నీ ఇంటి వాతావరణం కూడా ఉన్నతమవుతుంది. అప్పుడు నువ్వు సమాజం యొక్క వాతావరణాన్ని కూడా బాగుచేసినవాడ వవుతావు. ధర్మాన్ని కాపాడిన వాడవవుతావు. మానవుడు ఈ విషయంలో చాలా వెనకకు వెళ్లిపోయి ఉన్నారు. కాబట్టి మహాత్ములు మానవుణ్ణి ఈదిశగా మళ్లించుటకు ప్రయత్నిస్తున్నారు. మళ్లీ ఫరీద్ ఇలా అంటున్నారు–

"కాలేయా నాల్ బిగా డెయా యే ధౌలెయా నాల్ సంవార్"

నువ్వు బాలునిగా ఉన్నప్పుడు పర్వాలేదు. తప్పులు చేసి ఉండవచ్చు. కాని నువ్వు ఇప్పుడు తలపండిన వాడవు. తల తెల్లబడిన వాడవు. ఇప్పుడైనా మేలుకో. నిజం తెలుసుకో. బ్రతుకును బాగుచేసుకో. నేను ఇంతకాలం ఇలా బ్రతికాను. ఇక బాగుపడటం, మారటం, నిజం తెలుసుకోవటం. కళ్లు తెరవటం ఇప్పుడు సాధ్యమా నాకు అని అనుకోకు. మహాత్ములు నీకు అండగా ఉంటారు. నువ్వు నీ శేష జీవితాన్నైనాబాగుచేసుకో. ఇది సాధ్యమే. పొద్దున ఇంటిని మరిచి సాయంత్రానికి ఇల్లు చేరినవాణ్ణి మతిమరుపుగలవాడని అనలేము. తప్పిపోయిన వాడని చెప్పలేము. చెడిపోయిన వాడు ఎప్పుడూ బాగుపడడు అనునది నిజం కాదు. అలా అయితే వాల్మీకి బోయవాడు. దారి దోపిడి వాడు ఎలా

మహర్షిగా మారాడు. కౌడా అనే రాక్షసుడు యెలా తరించగలిగాడు? గణిక అనే పాపి యెలా పావనమైంది? కావున భగవంతుడు అందరికి అవకాశం ఇస్తాడు. ఆఖరు వరకు అవకాశం కల్పిస్తాడు. హే! మానవా నువ్వు ఇప్పుడు కూడా కళ్లు తెరువు. నిజం కనుము. బ్రహ్మజ్ఞానులను అనుసరించు. ఈ ప్రకాశమును అందుకొనుము. భగవంతుడు దయతలవని. మిమ్ములను త్వరత్వరగా ఇక్కడకు వచ్చి దర్శించుకొనే అవకాశం కల్పించని. ఉత్తరాఖండ్ గద్వాల్‌లలో ప్రతి సంవత్సరం రావటం జరుగుతుంది. మసూరిలో చాలా రోజులు ఉండే అవసరం కలుగుతుంది. అక్కడి నుండి చమేలి, గడ్వాల్ ప్రాంతాలలో తిరిగే అవకాశం లభిస్తుంది. అట్లాగే చాలా కొత్త ప్రాంతాలకు వెళ్ళే అవకాశం లభిస్తుంది. కాని ఇక్కడకు చాలా తక్కువ అవకాశం లభిస్తుంది. ఇకపై ఇక్కడికి కూడా చాలా త్వరత్వరగా వచ్చే భాగ్యం కలగని. మీలోని భక్తి, శ్రద్ధ తిలకించే అదృష్టం కలగని. భగవంతుని కృపతో మీరు ఇలాగే నిర్మల, నిర్లేప భక్తి చేస్తూ వుండాలి. ఈ సత్యమును తెలుసుకొంటూ మన బ్రతుకులను బాగు చేసుకొంటూ ఉండాలి. భగవంతుడు అందరికి ఈ ఇహలోక సుఖములను కూడా ప్రధానం చేయని. దానుడు ఈ శుభాకాంక్షలతో మీతో సెలవు తీసుకుంటాడు–

సజ్జనులారా! ధన్ నిరంకార్!

సమర్పణ: సవితా చౌదరి

అనువాదం:– భిక్షపతి

విజ్ఞప్తి

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా:

ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,
6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004.

డి.డి. పంపవలసిన చిరునామా:

సంత్ నిరంకారీ మండల్
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.

రెన్యువల్ : *ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యూవల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి చిరునామా, **టెలిఫోన్ నెంబర్** పోస్టల్ కోడ్ తెలియపరిచి పత్రిక నిరాటంకంగా మీకు చేరుటకు సహకరించగలరు.*

ఏదైనా కారణం చేత పత్రిక అందని యెడల పత్రిక కార్యాలయం టెలిఫోన్ నెం.: 040 23317679 కు సంప్రదించగలరు.

రచయితలకు సూచన :

మీ రచనలు కాగితానికి ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా చక్కని అక్షరాలతో రాసి పంపగలరు.

వ్యాసాలు, గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము, ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.

మానవుడు మనుగడ

– రచన :– గ్రంథి సత్యనారాయణమూర్తి, తాడేపల్లిగూడెం

"పుట్టిన రోజు పండుగే అందరికీ మరి
పుట్టింది ఎందుకో తెలిసేది కొందరికే"

సాధుమహాత్ములారా! మానవునిగా జన్మించటం ఒకవరం. పూర్వజన్మ సంస్కార బలం వలన ఈ నరజన్మ లభించింది. తల్లి గర్భాన్ని చీల్చుకొని పుట్టి పెరిగాం. ఎందుకుపుట్టి పెరుగుతున్నామో తెలియదు. గమ్యం తెలియని ప్రయాణం చేస్తున్నాము. పుట్టింది ఎందుకో తెలిసేది, గమ్యం తెలిసిన బ్రహ్మజ్ఞానులకు మాత్రమే. మానవునిగా పుట్టినందుకు మాధవునిగా ఎదగాలి. మాధవునిగా పరిణితి పొందాలంటే మానవత్వమనే బాటలో ప్రయాణిస్తూ మనసున్న మనిషిగా మనుగడ సాగించాలి. "నేను మానవుడను. మానవత్వమే నా ధర్మం" అని చెప్పిన సద్గురు భావం అక్షర సత్యం. విశాలమైన భావాలతో దేశవిదేశాలలో మానవాళిని ఉద్ధరించడానికి కంకణం కట్టుకున్న మహానుభావులు. బ్రహ్మజ్ఞాని శ్రీహరదేవ్‌సింగ్‌జీ మహారాజువారు సద్గురుగా లభించడం పూర్వజన్మ పుణ్యఫలం. వారి అడుగు జాడలలో జీవిద్దాం. వారి భావాలలో పునీతులమవుదాం. పుట్టింది ఎందుకో తెలిసేది సద్గురువు వలన బ్రహ్మజ్ఞానంతోనే. ''చిత్తశుద్ధి లేని శివపూజలేల భాండశుద్ధి లేని పాకమేల'' అన్నట్లు నీ చిత్తము పరిశుద్ధమై ఎప్పుడు నిలకడ చెందుతుందో అప్పుడే నీలోని శివుడు జీవుడు ఏకరసమై తత్వసాధనచే అంతఃకరణము నిశ్చలస్థితి పొందుతుంది. "ఎచట మనస్సు ఆగునో అదే తీయని హాయి" అదే యోగం. ఈ సాధన సద్గురు చరణాలలో లభిస్తుంది. రండి సమయం ఆసన్నమైంది. మేల్కొనండి. బ్రహ్మజ్ఞానం పొందండి. ఈ దుర్భర సంసార సాగరం దాటి అవలీలగా మోక్షమార్గం చేరవచ్చును.

సాధు మహాత్ములారా! ఈ లౌకిక ప్రపంచంలో మనిషికి – మనిషికి మధ్య ఘర్షణ జరుగుతూనే ఉంది. దీనికి మూలం స్వార్థంతో కూడిన ధనం. అస్థిరమైన ఆస్తిపాస్తుల సంపాదనలో నీతి, న్యాయం, ధర్మం మరిచి నీచంగా ప్రవర్తిస్తున్నాడు నేటి మానవుడు. తరతరాలకు మించి ఆస్తిని సంపాదించుటలో తలమునకలై జీవిస్తూ, దాన్ని కాపాడుట కొరకు ముప్పతిప్పలు పెడుతున్నాడు. లౌకికమైన మాయ తన బలంతో మానవుని లొంగ దీసుకుంటుంది. ఎంత తరచి తరచి ఆలోచన చేసినప్పటికీ చివరకు ఒకే సమాధానం. "జాతస్య మరణం ధృవం" మానవుని మనుగడ ఏవిధంగా సాగినప్పటికీ మరణం తధ్యం. "Think of death always and you will realise the truth of every word, I say" – స్వామి వివేరానంద. నీవు ఎప్పుడైతే మరణం గురించి ఆలోచిస్తూ ఉంటావో అప్పుడే నేను చెప్పేది విశదమవుతుంది అంటారు.

సాధు మహాత్ములారా! రాజులు రాజ్యాలు పాలించిన పూర్వకాలంలో యుద్ధాలు, దండయాత్రలు జరిగేవి. బలహీనుడు ఓడిపోతే బలవంతుడు ఆ రాజ్యమును ఆక్రమించుకొనేవాడు. ఆ యుద్ధం అంతటితో ఆగిపోయేది. ప్రస్తుత సమాజంలో నిత్యము మానవుని హృదయ క్షేత్రంలో అంతర్యుద్ధం జరుగుతూనే ఉంది. సత్యానికి – అసత్యానికి, ధర్మానికి–అధర్మానికి, న్యాయానికి – అన్యాయానికి, శాంతికి–అశాంతికి యుద్ధం రగులుతూనే ఉంది. ధర్మాసనం కూడా డబ్బుకు అమ్ముడు పోతుంటే ఏమని మాట్లాడగలం. మనసు మూగబోతుంది. అధర్మం వెక్కిరిస్తుంది. న్యాయం అభాసుపాలౌతుంది. ఈ విధమైన మానవుని

మనుగడలో సమాజం ఏ దరికి చేరుతుంది? శ్రీశ్రీ మహా కవి ఎప్పుడో చెప్పేరు. "ఇది కుళ్ళిన సంఘం. వయసు మళ్ళిన సంఘం" అని భాస్యం చెప్పేరు. ఇలాంటి సమాజాన్ని ఉద్ధరించాలంటే, ఒక్క హరదేవ్ సింగ్‌జీ మహారాజ్ చాలరు. గ్రామ గ్రామానికి ఒక్కొక్క హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ కావాలి. సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. ప్రతి మానవుని హృదయంలో మార్పు రావాలి. అప్పుడే సమ సమాజం ఏర్పడుతుంది. అందరూ సుఖ శాంతులతో జీవనం సాగించవచ్చును. ప్రతి హృదయంలో తపన, వేదన, తెలియని ఆరాటంతో ఈ సంసార సుడిగుండంలో నిత్యం నలిగిపోతూ జీవచ్ఛవంలా జీవిస్తున్నాడు నేటి మానవుడు. మందిరాలలో / మసీదులలో చర్చి / హరిద్వారాలలో చూడండి జనం భక్తితో, భయంతో ప్రదక్షిణలు చేస్తున్నారు. భక్తి పెరిగింది. కాని జ్ఞానం లేదు. దేవుడి పట్ల బ్రహ్మజ్ఞానం కలుగలేదు. మానవుడు తనను తాను ఉద్ధరించుకోవాలి. ఇది బ్రహ్మజ్ఞానం వలననే సాధ్యమవుతుంది. పరమార్థ తత్వ విజ్ఞానులతో సాంగత్యం వల్ల సాధ్యమవుతుంది.

సాధుమహాత్ములారా! బ్రహ్మజ్ఞానం వలన భక్తి, జ్ఞాన, వైరాగ్యములు అంకురించి మానవుని హృదయంలో చక్కని మార్పు వస్తుంది. మనుగడలో, జీవన విధానంలో సుఖశాంతులు పొందవచ్చును. మానవునిగా జన్మించినందుకు జన్మ ధన్యత చెందుతుంది. భక్తకబీరు, భక్త మీరాబాయి, భక్త రామదాసు, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందులు మొదలగు వారంతా బ్రహ్మజ్ఞానంలో నిలకడ గలిగి మోక్షమార్గం చెందారు. వీరంతా మన హృదయాలలో జీవించియున్నారు. ఈ పుడమి ఉన్నంతవరకు వారి బావాలు, వారి సిద్ధాంతపరమైన జీవన విధానం కలకాలం నిలిచి ఉంటుంది.

సాధుమహాత్ములారా! ఒక మాసపత్రికలో బాబాజీ తన ప్రసంగ సారాంశాన్ని దాసుడు గుర్తుచేస్తున్నాడు. "మానవులు దేహం ధరించగానే మానవులుగా గుర్తింపురాదు. మానవునిగా మనస్వభావం మారాలి. అప్పుడే మానవునిగా మనగలుగుతాము. ఇతరులకు సంతోషాన్ని కలిగిస్తాము. పరులకు అండగా ఉంటాము. ఏడ్చేవారిని నవ్వించ గలుగుతాము. గాయాలను మాన్పుతాము. ఇలాంటి భావాలతో కర్మలు చేస్తే మానవులుగా గుర్తింపు కలుగుతుంది. లేకుంటే మానవదేహం ధరించిన రాక్షసులుగా పిలవబడతాము. రాక్షసులుగా ప్రవర్తించితే మన చుట్టూ హింసాత్మక వాతావరణం, అశాంతి నెలకొంటుంది. మానవుడు మానవుని ఎక్కువగా నష్టపరుస్తున్నాడు."

పై సారాంశం దాసుని మనసులో బలమైన ముద్ర వేసింది. ఇది యదార్థం. ఆలోచించండి. ఎవరికి వారు చైతన్యవంతం కావాలి. వజ్రం లాంటి ఈ మానవ జన్మను సద్గురుభావాలతో పునీతం చేసుకో గలిగితే మానవుని మనుగడకు ఒక అర్థం పరమార్థం కలుగుతుంది.

అకర్తాభావం కొరకు నిరంతరం పశ్చాత్తాప హృదయంతో నిరంకార పరమాత్మతో ఎడతెగని సంబంధం ఏర్పరచుకోండి. కర్మలన్నీ వాటంతట అవే విచ్ఛిన్నమైపోతాయి. అప్పుడే ఆత్మ సుఖం లభిస్తుంది. ఇది ముమ్మాటికీ సత్యం. సద్గురు చరణాలలో బ్రహ్మజ్ఞానం పొందండి. భక్తి జ్ఞాన వైరాగ్యములను అలవరుచుకోండి. తనువు, ధనము, మనస్సులపై వ్యామోహం వీడండి. క్రమక్రమంగా మోక్షమార్గం దరిచేరండి.

సాధు మహాత్ములారా! దాసునికి పూర్తి పరిజ్ఞానం లేదు. బ్రహ్మజ్ఞానం పొంది సద్గురుపై పూర్ణవిశ్వాసంతో ఈ చిన్న వ్యాసం వ్రాసే ప్రయత్నం చేసాను. సమయపు సద్గురువు బ్రహ్మజ్ఞాని హరదేవ్‌సింగ్‌జీ మహారాజువారు చిరుప్రాయంలోనే గురుస్థానం స్వీకరించినప్పటినుండి, మానవాళి హృదయాలలో భక్తి, జ్ఞాన, వైరాగ్యములను

అంకురింపచేస్తున్నారు. ప్రతి హృదయంలో ప్రేమ తత్వాన్ని నింపి చైతన్యవంతులను చేస్తున్నారు. "నిన్ను నీవు తెలుసుకో. ఒక్కడివైపో' అంటూ చక్కని మార్పుని కలుగజేస్తున్నారు. నత్యమైన మార్గం ఇది సాధుమహాత్ములారా! అందరికీ తెలిసిన వాస్తవసత్యం ఏమంటే ఎన్ని ధనధాన్యాలు, ఆస్తిపాస్తులు, పేరు ప్రఖ్యాతులు సంపాదించినప్పటికీ మరణం నుండి తప్పించుకోలేరు. మరణించిన పిమ్మట భార్యాబిడ్డలు, అన్నదమ్ములు, స్నేహితులుగాని ఎవరూ వెంటరారు. వచ్చినా అది వల్ల కాటివరకే పరిమితం. నీవు దాచిపెట్టుకొన్న ధర్మగుణం, త్యాగనిరతి, సేవాభాగ్యం నీ మంచి నీ వెంట ప్రయాణమై ఉంటాయి. ఈ నగ్నసత్యం తెలిసినప్పటికీ మాయలో పడి మోస పోతున్నాం. మేల్కొనండి. ఈ దుర్లభమైన మానవుని మనుగడ నుండి తప్పించుకొనే ప్రయత్నం చేయండి. బ్రహ్మజ్ఞానంలో ఆత్మ శాంతిని పొందండి. ప్రకృతిలో ప్రతి అణువణువున పరమాత్మ తత్వాన్ని దర్శించండి. మానవుడే – మాధవుడు అని భావనలో మోక్షమార్గం దరిచేరండి. ఈ ఆధ్యాత్మిక జీవనవిధానం అనంతమైన శక్తి గలది. అమృతత్వం పొందవచ్చును. భారతీయ సంప్రదాయంలోఎందరో మహానుభావులు పునీతులై యోగసిద్ధి పొంది మోక్షమార్గం చేరారు. వారి మార్గంలో పయనిద్దాం. వారి ఆశీస్సులతో జీవిద్దాం. రండి తరించండి.

సద్గురు ఆశీస్సులతో మీ దాసాన దాసుడు.

పత్రికల సభ్యులకు సూచన

పత్రిక పేపర్ ధరలు వృద్ధి అవుతున్న దృష్ట్యా ముద్రణ విషయంలో ఇవ్వబడుచున్న అధిక సబ్సిడీని తగ్గించుటకై నిరంకారీ పత్ర – పత్రికల వార్షిక, త్రైవార్షక మరియు శాశ్వత చందాలు సంత్ నిరంకారీ, హంస్తీ దునియా (మాసిక) మరియు ఏక్‌నజర్ సమాచార పత్రికల ధరలు 01.11.2012 నుంచి ఈ క్రింద విధంగా వుండును. భారత్ మరియు నేపాల్

వార్షిక చందా రూ.100/-
3 సంవత్సరాలకు రూ.250/-
10 సంవత్సరాలకు రూ.600/-
శాశ్వత చందా (20 సంవత్సరాలు రూ.1000/-)

సంత్ నిరంకారీ మరియు హంస్తీ దునియా (మాసిక) విడిపత్రి రూ.10/- ఏక్‌నజర్ (పక్ష పత్రిక) విడిప్రతి రూ.5/-

విదేశాల్లో ధరలు మార్చబడలేదు. మీరు 31.10.2012 వరకు సభ్యత్వం పొందిన యెడల పాత ధరల ప్రకారం చెల్లించవలెను. లేనిచో కొత్త ధరలు చెల్లించాల్సి ఉంటుంది.

సి.ఎల్. గులాటీ, ఇన్‌ఛార్జ్ పత్రికా విభాగ్, సంత్‌నిరంకారీ మండల్, ఢిల్లీ

మసూరి దివ్యజ్ఞానయాత్ర

– నరసింహరాజు, సేవాదళ శిక్షక్, భీమవరం

శ్రీ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ గారి కృపతో ఆంధ్రప్రదేశ్ జోనల్ ఇన్‌చార్జి బెహన్‌జీగారి ఆశీర్వాదంలో భీమవరం నుండి 70 మంది మహా పురుషులు హైదరాబాద్ నుండి శ్రీగోపాలకృష్ణగారు ఇంకా నలుగురు మహాపురుషులు, ఈ దాసుడు ఆనందంతో ఈ మసూరి జ్ఞానయాత్ర సాగినది.

మసూరి (ఉత్తరాఖండ్)లో శ్రీ సద్గురు దివ్య స్పర్శ (పాద) సంభాషణ, దర్శనం వలన అందరికి మనసులు పరవశమైనాయి. అక్కడ కొండప్రాంతాల్లో చల్లగా ఆహ్లాదకరమైన వాతావరణం కల్గుతుంది. హృద యానికి ఆనందం కల్గుతుంది. సుందర వాతావరణం మనస్సుకి ఆహ్లాదాన్ని కల్గించింది.

భీమవరం నుండి 7వ తారీఖున బయల్దేరి ఢిల్లీకి వచ్చి ఢిల్లీ నుండి డెహారాడూన్‌లో స్టేషన్‌కి వెళ్ళగా మహాపురుషులు వచ్చి భవనానికి తీసుకువెళ్ళి అక్కడ టిఫిన్లు, స్నానాలు అయ్యాక మసూరి వెళ్ళాం. అక్కడ సద్గురు కృపావర్షంతో ప్రేమధారలు పారుతూ ఉన్నాయి. అందరూ ఉత్సాహంతో సద్గురు దర్శనం చేసుకుని 3 రోజులు ప్రతీ ఘడియ ఆనందం పొందాం. ఇది జీవితంలో మర్చిపోలేని యాత్ర.

మనిషి మనిషిగా జీవించాలంటే మానవత్వమైన నైతిక విలువలు పెంచుకుని ప్రేమతో ఉండాలి. అక్కడ సేవాదళం చాలా భక్తి, శ్రద్ధ, ప్రేమతో సేవ చేసారు. అద్భుతమైన అనుభూతులు, ఈ ఆనందమయ వేడుక దాసుడికి మరియు వచ్చిన మహాత్ములందరికి హృదయం పరవశించి మనస్సు మయూరిలా నాట్యం చేసింది. అక్కడ తన్మయత్వంతో దేహభావన లేదు. 5 సం॥ల చిన్న వయస్సు నుండి 80 సంవత్సరముల వయసున్న వృద్ధులు ఆనందంతో జలపాతంలా ఉరకలతో పరవశులైనారు. వారి చిరునవ్వు ఆనందంతో అందరికి ఉత్సాహం పరుగులు తీసింది.

సద్గురు శిష్యులు కలిసిన అద్భుతమైన దృశ్యం. అందరూ అనుభూతితో, ఆనందంతో ఆయన దివ్యమైన చల్లని చూపు, తీయని చిరునవ్వుతో అందరినీ పలకరించారు. స్వచ్ఛమైన శ్వేతవర్ణం యొక్క ప్రకాశం అక్కడ గోచరిస్తుంది.

సద్గురు నేత్రాలు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. సద్గురు ప్రతీ కదలిక సంతోషాన్ని కలుగజేస్తుంది. తన శిష్యులైన మనందరికీ ప్రేమను పంచుతున్నారు. అందరి దృష్టి సద్గురుపైనే ఉన్నది. ప్రభు భక్తితో అందరూ ఆడుతూ పాడుతూ పొందిన అనుభూతి మాటల్లో వ్రాయ లేము. ఎవరుచూసినా తనివితీరదు. ఈ దర్శన భాగ్యం ఆత్మిక సంతోషాన్ని కలుగజేసింది. విశ్రాంతి అనేది లేకుండా శిష్యులకు ఇలాంటి ఆనందాన్ని కలుగ చేయ టానికి సద్గురువు అహర్నిశలు శ్రమిస్తూ అలుపెరుగరు.

నిష్కామ సేవలతో, సేవాదళం వారి మాటలతో అమృత ధార ప్రవహించింది. దివి నుండి భువికి వచ్చిన స్వర్గంలా ఉన్నది. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరికి తన పరివారాన్ని తీసుకువెళ్ళి, తన లీలను చూపించినట్లు మన తండ్రి హరదేవ్‌సింగ్‌గారు మసూరిలో వారు తన బిడ్డలకు ఆనందం పంచి వారి లీలలతో మైమరి పించారు. ఈ దాసుడి జీవితంలో ఇది మర్చిపోలేని యాత్ర. ప్రేమ, మరియు వినమ్రతతో సుశోభితం చేసిన సద్గురు దేవుని దివ్య కళ్యాణయాత్ర. ఈ దాసుడికి సద్గురువు యొక్క అపార ప్రేమ, కృపావర్షం కురిపించి నందున అనుభూతి, అనుభవంతో వ్రాసింది.

జీవితం గురించి

– జి.ఎం. రావు, భరత్‌నగర్ కాలనీ, హైదరాబాద్

జీవితం వడ్డించిన ఇస్తరిలాంటిది కాదు. దానిలోకి అన్ని సమకూర్చుకున్నప్పుడే వడ్డించిన ఇస్తరిగా పరిగణించబడుతుంది. అలాగే జీవి కడతేర వలెనన్న ఎన్నో ఒడుదుడుకులు, ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ఆ బాధలనుండి బయటపడిన నాడే సుఖమైన జీవితాన్ని పొందగలుగుతాడు. అసలు మానవుడు జీవితం అంటే ఎలా ఉంటుందన్న విషయం తెలిసికొనుట చాలా అవసరం.

జీవితం క్షణభంగురం. తామరాకుపై నీటిబొట్టు లాంటిది. ఎప్పుడు విచ్ఛిన్నమగునో కానలేము. అట్టిది ఈ జీవితం, ఇలాంటిదాన్ని గూర్చి ఉబ్బితబ్బిబ్బులగుట మానవునికి తగని పని. దీన్ని గూర్చి పెద్దలకడకేగి కూలంకషంగా తెలిసికొనవలసిన బాధ్యత మానవునికి చాలా అవసరము లేదా సౌశీల్యం. శీలసంపద కల్గిన ఉత్తమోత్తమమైన గురువు నాశ్రయించి తెలిసికొనుట ఉత్తమమైన పద్ధతి. జీవితాన్ని గురించి యోగులు, ఋషులు, మహాత్ములు వారి వారి అభిప్రాయాలను విశదపరిచారు. ఏలననగా భోగములు రోగనిలయము లని, ధనం మానాభిమానాలు, వాంఛలు ఊబి గుంటలని, సంసారము, జన్మ, మృత్యువు రోగతరంగం అజ్ఞానం, అధికారం, బౌతి జీవితం దుఃఖమయమని ఇట్టియందు జీవితం గడుపువాడు ఎండమావుల వెంటబడి దప్పిక తీర్చుకొనబోవు వెర్రి మానవుడని తెలియపరుచు చున్నారు.

జీవితమును ధన్యమొనర్చుకొను మార్గం ఇది కాదని సర్వులకు అనుభవము కావలయునని సుఖించు మార్గం తరించు పథము నెరింగించవలయుననియు జ్ఞానుల మహాత్ముల అభిప్రాయమై ఉన్నది. లోకోద్ధరణ కొరకే వారి నిర్విరామకృషి. భగవంతుడు మనలను ఈ పుడమిపై పడవేయునప్పుడు సుఖశాంతులలో విలాసవంతమైన జీవితాన్ని గడపమనికాదు. నీవు నీ పూర్వ జన్మలలో చేసిన తప్పులను, పాపాలను సరిదిద్దుకొని పున్నామ నరకములనే చక్రం నుండి బయటపడుటకు మానవజన్మ ప్రసాదించాడు. దీన్ని సద్వినియోగపరుచుకొనుటకు ఒక మంచి అవకాశ మిచ్చాడు.

ఏ జీవిన్నీ క్షణం కూడా కర్మ చేయక ఉండదు, ఉండలేదు. అది జీవి స్వభావము, మనము వచ్చినది కర్మ చేయుటకే. తద్వారా మన గతి నిర్ణయించ బడుతుంది. జనసేవ చేసిన జనార్దనుని సేవ చేసినట్లుగా మానవసేవ చేసిన మాధవుని సేవ చేసినట్లుగా పరిగ ణించబడుతుంది. జీవితలక్ష్యమే మన సంకీర్తన, సత్సంగం, పురాణ పఠనము, యోగా, ప్రాణా యామములు, ధ్యానములు మొదలైనవి నేర్పుటలో జ్ఞానులు నిరంతర కృషి చేయుచున్నారు. ఎందువలనంటే మానవ జీవితానికి ఒక విశిష్టమైన పరమావధి కల్పించవలయునని అంతేకాదు మానవాళిని ముక్తి మార్గంలో నడిపించుటకు శ్రమిస్తున్నారు.

శ్రీహరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారి యొక్క శిష్యరికంలో జీవి తరించుటకు పలువిధములైన ఆధ్యాత్మిక విష యములు తెలియచేయుచున్నారు. వాటిని ఆకళింపు చేసికొని ఆచరించిన రోజున జీవిత లక్ష్యం నెరవేరు తుందని తెలియబడుతుంది. గురుశబ్దం ఎల్లవేళలా స్మరించినందుదవల్ల జీవితం సఫలీకృతమగును.

కామము

-వి. లక్ష్మీపతిరాజు, తాడేపల్లిగూడెం

సృష్టిలో మానవజన్మయే మోక్షప్రాప్తికి అనుకూలమైనదని శాస్త్రములు బోధిస్తున్నవి. శరీర మాధ్యములు ధర్మసాధనం - కుమారసంభవం నందు మహాకవి కాళిదాసు అన్నారు. ఈ దేహంతోటే మోక్షమును సాధించాలి. జన్తూనాం నరజన్మ దుర్లభ మతః - వివేకచూడామణి ప్రాణులలో మానవజన్మ లభించడం దుర్లభము అనేక కోట్ల పశుపక్ష్యాదులు జన్మలలో తిరుగాడుచూ పుణ్యకర్మపరిపాకం వలన మనకు మానవజన్మ లభించినది. దేవతలు, యక్షులు, సిద్ధులు, కిన్నరులు, కింపురుషులు కూడా మానవజన్మ పొందుటకు తహతహలాడుతుంటారని వేదాంతం చెప్పుచున్నది. క్షీణే పుణ్యేమర్త్యలోకం విశన్తి - భగవద్గీత 9-21

కారణం ఆజన్మలు మోక్షప్రాప్తికి అనుకూల మైనవి కావు. ఏ జన్మలోనూ కూడా సుఖం లేదని గీతాచార్యుడు చెప్పియున్నారు. జన్మ మృత్యు జరా వ్యాధి దుఃఖ దోషాను దర్శనమ్ - భగవద్గీత 13-9. ప్రాణులు సతతం జన్మ,మృత్యు, జరా, వ్యాధి దుఃఖముల వలన సతమతమౌచున్నవి. కావున దుఃఖరాహిత్యము కొరకు మోక్షప్రాప్తి పొంది జీవన్ముక్త స్థితిలో జీవించి ఉన్నంత కాలం దుఃఖం నుండి విడివడి మరణానంతరం విదేహ కైవల్య ముక్తిని పొందవచ్చును. ఇదే మానవుని పరమావధి. పరమ లక్ష్యమై ఉన్నది. ఈ స్థితి బ్రహ్మ జ్ఞానం చేతనే పొందవచ్చును.

జ్ఞానా దేవతు కైవల్యం - శృతివాక్యం. జ్ఞానమే ముక్తిని కలుగచేస్తుంది., జ్ఞానం వినామోక్షో నసిద్ధ్యతి - ఆత్మబోధ.జ్ఞానం లేనిదే మోక్షం సిద్ధించదు. మనందరం ధన్యులము. సద్గురుదేవులు శ్రీ హరదేవ్‌సింగ్ మహారాజ్ వారు మనకు పరమాత్ముని తత్వం పరిచయం చేసియున్నారు. సాధనా మార్గములు అనగా సేవ, స్మరణ, సాంగత్యం మరియు పంచప్రమాణములు ప్రసాదించెను. కావున మనం సాధనాతిశయము వలన ఆత్మానుభూతి పొందవలసి యున్నది.

శ్లో॥ దుర్లభంత్రయమే వైతత్ దైవానుగ్రహ హేతుకమ్
మనుష్యత్వం ముము క్షుత్వం మహాపురుష సంశ్రయః
-వివేక చూడామణి.

భావం:- మనుష్య శరీర ప్రాప్తియు, మోక్షేచ్ఛయు, మహాపురుష (సద్గురువు) దర్శనము ఈ మూడును దుర్లభమైనవి. దైవానుగ్రహమున గాని లభించవు. మనమందరం ఇవన్నియు సద్గురు కృపతో పొంది యున్నాము. బాబాజీ గారు మనకు ప్రసాదించిన సాధనా సంపత్తిని అనుష్ఠానము చేసి పరమాత్మ ప్రాప్తిని పొందాలి. పరమాత్మప్రాప్తికి ప్రతిబంధకమైన విషయ చింతన, వాసనలు, వికారములు సమూలంగా తొలగించు కోవలెను. దీనివలన అంతఃకరణ శుద్ధి కలుగుతుంది. అనగా ముక్తి కలుగుతుంది.

విషయచింతన:- ప్రాపంచిక విషయ చింతన తగ్గించి పరమాత్మ చింతన పెంచుకోవాలి. మనకు బాబాజీగారు ప్రసాదించిన మంత్రం. స్మరణ పెంచుకోవాలి. నిరంతరం సర్వాత్మదర్శనం చేస్తూ బ్రహ్మభావనతో ఉండాలి.

వాసనలు:- అనగా సంస్కారములు, అలవాట్లు శుభవాసనలతో అశుభవాసనలు తొలగించుకొని

అంతిమములో శుభవాసనలు కూడా తొలగించు కోవాలి. అవగాహనా క్షయం పొందాలి.

3. వికారములు:- ఇవి మనసునకు సంబంధించినవి ప్రధానమైన వికారములు. రాగం, ద్వేషం, అరిషడ్వర్గములు అనగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు. మరియు ఈర్ష్య, అసూయ, దంబము, దర్పము, అహంకారము, ఆశ, విషయేచ్ఛ దురహంకారం. పైన వివరించిన విషయచింతన, వాసనలు, మనోవికారములు సంపూర్ణంగా నివృత్తి చేయుట వలన అంతఃకరణ శుద్ధి కలుగుతుంది. అనగా పరమాత్మ ప్రాప్తి కలుగుతుంది.

అరిషడ్వర్గములలో మొదటిదైన కామం అనగా కోరిక గురించి విచారించెదము. కోరిక వలననే మానవుడు కర్మలు ఆచరించును. కోరికలు బంధ హేతువులు. లేని దాన్ని పొందుటకు చేయు ప్రయత్నమే కోరికల వెనుక స్ఫూర్తియై యున్నది. యదార్థానికి ఆత్మవైన నీకు లేనిదంటూ ఏమీలేదు. సర్వమూ నీయందే ఉన్నది. ఇది తెలియక పోవుటయే అజ్ఞానం. అజ్ఞానం చేత ప్రేరేపితుడైన మానవునిలో కోరికలు ఉద్భవిస్తాయి. కోరికలు తీర్చుటకై కర్మలాచరించుట జరుగుచున్నది. కర్మలకు నాంది అజ్ఞానము అని తెలియుచున్నది. వస్తువులనుండి ఆనందము లభిస్తుందని భావించుటయే కర్మాచరణకు పునాదియై ఉన్నది. ఆత్మానుభూతి పొందిన వానికి సర్వకోరికలు తీరినవి. ఎందువలన అనగా తాను బ్రహ్మంగా చెందుట వలన, సర్వము బ్రహ్మమయంగా దర్శించుట వలన తాను పొందవలసిన కోరికలేదు. వానినే ఆత్మకాముడు అందురు. అనగా కోరికలు లవలేశములంత కూడా లేనివాడు. లేక సర్వకోరికలు సిద్ధించిన వాడు అని అర్థం. మోక్షసాధనకు ప్రధాన ప్రతిబంధకము కామం.

సంసార రూపవృక్షము ఉత్పత్తి చేసే అంకురమే తృష్ణ. సామాన్యంగా కోరికలు నాలుగు రకాలుగా పరిణామం చెందుతుంటాయి. అవి 1. వాసన, 2. స్పృహ, 3. ఇచ్ఛ 4. తృష్ణ.

1. వాసన:- భౌతికమైన అనుకూల పదార్థములు పొందుట వలన, ఇందుకు ప్రతికూలంగా పై పదార్థములు కోల్పోవుట చేతను కలిగే రాగద్వేష జనిత సూక్ష్మమైన కోరిక ఏదైతే ఉందో, దేని స్వరూపమైతే పూర్తిగా వికసించలేదో దానిని వాసన అంటారు.

2. స్పృహ:- ఏ వస్తువైనా లేదు అని తెలియుటచే లేని వస్తువు యొక్క ఆవశ్యకతను గుర్తించడం జరుగుతుంది ఈ ఆవశ్యకత రూప కోరిక పేరే స్పృహ, కోరికల యందలి అత్యాశయే ఆవశ్యకత యొక్క వికసిత రూపం.

3. ఇచ్ఛ:- పైన ఉదహరించబడిన వస్తువుల యొక్క లోపమును పూర్తి గావించుటకు వెల్లడియైన కోరికనే ఇచ్ఛ అందురు. ఇది కోరిక యొక్క పూర్తిగా వికసించిన రూపం.

4. తృష్ణ:- సరిపడునంత వస్తువులు లభించినప్పటికీ వాటిని ఇంకా ఇంకా వృద్ధి చేయాలనే కోరిక ఏదైతే ఉందో దానినే తృష్ణ అందురు. ఇది కోరిక యొక్క అత్యంత స్థూలరూపం.

విషయచింతన వల్ల కలుగు ఘోర ప్రమాదమును గీతాచార్యుడు ఈ విధంగా బోధిస్తున్నాడు.

శ్లో॥ ధ్యాయతో విషయాన్ పుంసః
సఙ్గస్తే షూమ జాయతే
సఙ్గాత్ సంజాయతే కామః
కామాత్ క్రోధో ఛిజాయతే ॥ (భగవద్గీత 2.62)

శ్లో॥ క్రోధాత్ భవతి సమ్మోహః
సమ్మోహాత్ స్మృతి విభ్రమః
స్మృతి భ్రంశాత్ బుద్ధినాశః

బుద్ధినా శాత్ ప్రణశ్యతి। (భగవద్గీత 2.63)

భావము:- మనుజుడు శబ్దాది విషయములు చింతించుట వలన ఆ విషయముల యందాసక్తి జనించుచున్నది. అట్టి ఆ శక్తిచే దానియందాతనికి కోరిక ఉదయించుచున్నది. ఆ కోరిక కోపము పుట్టుచున్నది. కోపం వలన అవివేకం, అవివేకం వలన మరుపు, ముప్పు వలన బుద్ధి నాశము క్రమంగా సంభవించు చున్నది. బుద్ధినాశంచే తుదకు పూర్తిగా పతనమవు తున్నాడు.

కామం (కోరిక) ఎంత బలీయమైనదో ఈ శ్లోకం వివరిస్తున్నది.

శ్లో। కామేన విజితో బ్రహ్మా కామేన విజితో హరః।
కామేన విజితో విష్ణుః శక్రః కామేన నిర్జితః।।
(ఆత్మపురాణం)

భావం:- కామదేవుడు బ్రహ్మను జయించెను. విష్ణువుని ఈశ్వరుని, ఇంద్రుని కూడా జయించెను. కావుననే కామం సర్వానర్థములకు మూలం అని చెప్పబడును. కావున కామం (కోరికలను) తొలగించుకొనవలెను. ధనము నార్జించుట యందును, రక్షించుట యందును, వ్యయం నందును కలుగు దుఃఖమునకు మూలమే కామం (కోరిక).

శ్లో।తృష్ణా మాత్రాత్మకో బన్ద స్తన్నాశో మోక్ష ఉచ్చతే।
భవా సంసక్తి మాత్రేణ ప్రాప్తి తుష్టిర్ముహుర్ముహుః।।
(అష్టావక్ర గీత)

భావం:- తృష్ణ మాత్రమే బంధము. దాని నాశనమే మోక్షమని చెప్పబడుచున్నది.

పైన ఉదహరించిన విషయములను అనుసరించి మనము తృష్ణను త్యజించాలి. తృష్ణ అనగా కోరికల యొక్క స్థూలరూపమని తెలుసుకున్నాము.

ఈ దేహంతోనే పరమాత్మ ప్రాప్తి పొందాలి. కాబట్టి దేహ నిర్వహణకు సంబంధించిన కోరికలను మితపరచు కోవాలి. అనగా మితమైన ఆహారం, వస్త్రములు, గృహం, జలం, వాయువు పొందవచ్చును. జలం, వాయువు ప్రకృతి యొక్క ప్రసాదితములు కాబట్టి ఆహార, వస్త్ర, గృహ విషయములలో చాలా మితంగా ఉండాలి.

పరమాత్మ ప్రాప్తి కామం (కోరిక) ప్రధానమైన ప్రతిబంధకము కాబట్టి కామం లేక తృష్ణను సంపూర్ణంగా తొలగించుకోవలెను. మనందరం కాముడు నుంచి ఆత్మకాయుడుగా చెన్నొందవలెను.

దీనికి సద్గురు నిరంకార బాబాజీగారు ప్రసాదించిన సాధన సంపత్తిని ఆలంబనగా తీసుకుని సాధనాతి శయము వలన మనమందరము కూడా జీవన్ముక్తులమై తరించెదము గాక. ఇదే మనం గురుదేవులకు ఇచ్చే గురుదక్షిణ.

65వ నిరంకారీ సంత్ సమాగం

3,4 మరియు 5 నవంబర్‌న ఢిల్లీలో

ఢిల్లీ 12 జులై, 65వ నిరంకారీ సంత్ సమాగం. ఈ సంవత్సరం 3,4 మరియు 5 నవంబర్ 2012న ఢిల్లీలో సద్గురుబాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజు యొక్క పావన సాన్నిధ్యంలో ఏర్పాటు చేయబడుతుంది.

ఈ ఘోషణ కేంద్రీయ ప్రణాళికా మరియు సహకార బోర్డు యొక్క వాయిస్ చైర్మన్ శ్రీ ఖేమరాజ్ చడ్డాగారు చేశారు. ఈ శుభ సూచన విని శ్రద్ధాళులందరు కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు.

సత్యమార్గము

-సి.వి.యస్.యన్. వర్మా, బోని

మానవజన్మ ఎంతో ఉత్కృష్టమైనది. అది లభించడం పూర్వజన్మ సుకృతమని అనాదిగా ఎందరో మహావేత్తలు, మహాజ్ఞానులు బోధిస్తూనే ఉన్నారు.

జ్ఞానం అంటే నిన్ను నీవు తెలుసుకోవడం, అజ్ఞాన మంటే ఇతరులపై దృష్టిపెట్టి వారి తప్పుల్ని ఎంచడం, తనను తాను తెలుసుకోకపోవడం ఈ అజ్ఞానం మనిషిని ఎంత వరకు తీసుకొని వెళ్తుందంటే తన జీవిత కాలాన్ని ముగింపు వరకు తీసుకుని వెళ్తుంది, ఫలితం సున్నా, జన్మ వృధా పునర్జన్మ ఏదో!

అసలు నువ్వెవరు, ఎందుకోసం మానవుడిగా జన్మించావు అన్న ఆలోచన ఒక్క క్షణం మనం అంతర్ముఖంగా ఆలోచించాలి ఇది మానవ సహజం. ఎప్పుడైతే మానవుడు భౌతిక సుఖాలపై దృష్టిని కేంద్రీకరించాడో, అప్పుడే పరమార్థిత చింతననుంచి మానవుడు దూరమయ్యాడు. అదే అధఃపాతాళానికి దిగజారజం మొదలైంది. మానవజన్మ ఐహిక సుఖాలే శాశ్వతమనుకునే మానవుల్ని కప్పేసింది ఈమాయ. అసలు సత్యాన్ని గ్రహించలేక మనిషి అజ్ఞానంలో మునిగిపోతున్నాడు.

ఒకసారి నిన్ను గురించి ఆలోచించుకో. ఆత్మకు పరమాత్మకు ఉన్న సంబంధం ఏమిటి? పరమాత్మ అంటే ఏమిటి? అందుకోసం అనుసరించాల్సిన మార్గ మేమిటి? ఆత్మనశిస్తుందా? శరీరం నశిస్తుందా? జ్ఞాన మార్గమేమిటి? ఉపనిషత్తులు, వేదాల్లో దాగిఉన్న సత్యా లేమిటి? ఇవన్నీ ఏ మనిషిని అయోమయంలో పడే స్తాయో, అప్పుడే వాడు పరమార్థ ప్రయాణానికి మార్గం సుగమమైనట్లు. ఈ సత్యాన్ని గ్రహిస్తే నిరం తరం వేదన, బాధలు వేధించవు. కుతంత్రాలకు అవకాశం ఉండదు. అదో జగత్తునుండి జాగ్రదవస్థలోనికి ప్రయాణిస్తాడు. ఇవన్నీ తెలియాలంటే జ్ఞానసముపార్జన అవసరం. పరమార్థిక జ్ఞానం కోసం ప్రయత్నించడం అన్నమాట. అలాంటి బ్రహ్మజ్ఞానం తెలుసుకుంటే మానవజీవనం వికసించి, ఎటువంటి ప్రలోభాలకు లోను గాకుండా మానవజన్మ సార్థకమవుతుంది.

మంచి: సత్యం, ధర్మం, న్యాయం, అహింస, అణకువ, జీవించి ఉన్న తల్లిదండ్రుల సేవ, రోగులకు, వృద్ధులకు సహాయం తోటిమానవులకు సహకారం, పేదవారిపట్ల ప్రేమ, మౌనం, ధ్యానం.

చెడు: అసత్యం, అన్యాయం, అధర్మం, హింస, దౌర్జన్యం, దొంగతనం, జూదం, తాగుడు, వ్యభిచారం, లంచగొండి తనం, కామం, క్రోధం, లోభం, మదం, మోహం, మాత్సర్యం ఇవి.

వీటిని ఎరిగి నడుచుకోవాలని అప్పుడే జన్మ సార్థకమవుతుంది.

బాల్యం ఒక ఆట. యవ్వనం ఒక పాట.
సంసారం ఒక ఈత. వృద్ధాప్యం ఒక బాట
ఇది తెలుసుకుని జీవించడమే యోగం
తెలియక జీవితాన్ని సాగించడమే ప్రమాదం

కావున ఈ పారమార్థిక చింతనలో మొదలై పైన తెలిపిన మంచి కర్మలనే ఆచరిస్తూ మహాత్ముల వద్దకు పోయి సందేహాలను నివృత్తి చేసుకొని సాంగత్యములలో చేరి మన ప్రయాణాన్ని ఒక మార్గంగా చేరాలి. దురలవాట్లు గల స్నేహితులకు దూరం కావాలి.

ప్రపంచంలో నీవు దేనికొరకైతే పరితపిస్తున్నావో అది నీకు లభించదు. నీలోనికి నీవు (అంతరంగమందు) పయనిస్తూ నిండుదనంతో జీవిస్తున్నప్పుడు నీవు వద్దనుకున్నా అది నీ వద్దకు చేరుతుంది.దేని కోరకు

ఆరాటపడవద్దు. సాధన మాత్రం కొనసాగించు దేహసుఖం ఆశించకు. రోజుకొక మెట్టును ఎక్కినట్లుగా ఆధ్యాత్మిక సాధనవైపు ప్రయాణించు. మహాత్ములు ఎక్కడ ఉన్నా కష్టించి వెళ్ళు, ఆత్మానందం పొందు.

జీవిత పరమార్థం చెందాలంటే ఈ మానవజన్మతో జనన మరణ చక్రాన్ని వదిలించుకోవాలి. అదియే ముక్తి. అలాంటి స్థితి పొందాలంటే బ్రహ్మజ్ఞానం పొందాలి. బ్రహ్మజ్ఞానం కావాలంటే సరైన సద్గురువు లభించాలి. బాధించే గురువు కాకుండా, బోధించే గురువు. కులమతాలకు అతీతంగా బోధించేవాడు సమర్థ సద్గురు బాబా హరదేవ్‌సింగ్ మహారాజ్‌గారు. వీరి గురుస్థానాలు అన్ని జిల్లాలలోను, గ్రామాలలోను ఉన్నాయి. ఆ మహాత్ముల బ్రహ్మజ్ఞానం భగవద్గీతకు ప్రమాణమైనది, వేదాలకు సరితూగునది, విశ్వాసంతో ప్రయత్నిస్తే, జన్మ ముగింపే అలాంటి మహాత్ముల చరణాలలో మనం జ్ఞానం పొందితే మనకు జన్మజన్మల మాలిన్యం పోతుంది. మన జీవితం ఎక్కడ ముగింపో ఎవరికిని తెలియదు. కావున వెంటనే గురువును ఆశ్రయించి గురుబోధనలు విని ప్రమాణములను పాటించి, బ్రహ్మజ్ఞానం పొంది ఇప్పటితో ఈ మానవజన్మతో ముక్తిని పొంది పరమార్థం పొందాలి.

భగవంతునికి నైవేద్యం

– రాజ్యలక్ష్మి, ఏలూరు

భగవంతునికి మనం రోజూ నైవేద్యం సమర్పిస్తున్నాం. ఈ నైవేద్యం మనకెక్కడిది. భగవంతుని సృష్టిలోనిది. ఆయనకు ఇవ్వడానికి అసలు మన దగ్గర ఏముంది? మనం ఈ భూమి మీదకు వచ్చాక తయారు చేసినవి రెండు. ఒకటి 'నా' అనే 'మమకారం'. ఇంకొకటి దానివలన వచ్చిన 'అహంకారం'. ఇది నేను చేసిన తప్పు కనుక 'నాది, నాది' అంటూ నేను చేసిన తప్పును ఈ రోజు నైవేద్య రూపంలో "నీదే, నీదే" అంటూ అహంకార, మమకారాలను సమర్పిస్తున్నాను.

మనకు ఎంతో సంపద ఇచ్చాడు భగవంతుడు. ఏం కావాలన్నా ప్రయత్నిస్తే లభించగల విశ్వాసాన్ని ఇచ్చాడు. విచిత్రం ఏమిటంటే కామధేనువు లాంటి భూమిపై నివసిస్తూ కూడా ఇంకా ఏదో ఇవ్వమని దైవాన్ని ప్రార్థిస్తూనే ఉన్నాం. సిరిసంపదలు, ధాన్య రాశులు, బంగారు గనులు, జల జల పారే జీవనదులు ఒకటేమిటి ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఉన్నాయి. చివరకు మన మానవజన్మ లక్ష్యం. భగవంతుణ్ణి తెలుసుకోవడం. దాన్ని తెలిపే సద్గురువు కూడా ఈ భూమ్మీద మనతో పాటే ఉన్నారు. ఇంతకన్నా ఏం కావాలి. అయినా ఆ దేవదేవునికి వింత వింత విన్నపాలు చేస్తూనే ఉన్నాం. ఇంత ఉండగా హాయిగా బతకాల్సిన మనం భారంగా బతుకులీడుస్తున్నాం.

ఏది లభిస్తే సర్వమూ లభించినట్లవుతుందో, ఏది తెలుసుకుంటే సర్వమూ తెలిసినట్లవుతుందో అటువంటి బ్రహ్మజ్ఞానం కోసం భగవంతుణ్ణి వేడుకోవాలి. కర్పూరం వెలిగితే ఏమీ మిగలదు. అదే విధంగా భగవంతుని దివ్యమైన ఆరాధనలో నేను నాది అనేవి ఏమీ మిగలకుండా కర్పూరంలా అదృశ్యమై పోవాలి.

అటువంటి శక్తిని, బుద్ధిని బాబాజీ మనందరికీ ఇవ్వాలని సద్గురువు చరణాలలో వేడుకొందాం.

సద్గురు చరణాలే భవసాగరం దాటించే నౌక

– 'శివ' నిరంకారీ, నిజామాబాద్

సాధు మహాపురుషులారా! సద్గురువు పరమ దయాళువు. తమ శరణాగతికి ఎవరు వచ్చినా అభయమిస్తాడు. నిర్భయులుగా చేస్తాడు. వారికి కలిగిన సంసార తాపాన్ని తొలగిస్తాడు. "విరహసే వ్యాకుల్ జోతి ఆవే సద్గురు రామ్ మిలాతాహై" తన దగ్గరకు ఎవరు వచ్చినా, వారి లోపములు, కులగోత్రాలు ఇలాంటి భేదాలు ఏవి చూడకుండా పరమాత్మ ప్రాప్తి కలిగించి అన్ని తాపములను దూరం చేస్తాడు. భవసాగరంలో చిక్కుకొని ఆ భవబంధాలతో బాధపడే వారికి గురుచరణాలనే నావ దొరికిన చాలు, గురుశరణాగతి అనే నౌకలో కూర్చుంటే చాలు. గురువు వారిని సునాయాసంగా, సులభంగా ఈ మాయానదిని దాటిస్తారు. అయితే గురుచరణాలలో పూర్తి భక్తి ఉండాలి, విశ్వాసముండాలి. అప్పుడే ఈ నౌకలో కూర్చొని ఈ మాయానదిని సులభంగా దాటగలము. శ్రద్ధ, విశ్వాసం, ప్రేమ, భక్తి ఇవి లేకపోతే నావలో కూర్చున్న తరువాత కూడా దరి చేరలేము. నిర్భర భక్తి సంసారాధచిరాద్భవ ముక్త" గురుచరణాలలో వున్న వారికి గురువుపై ప్రేమ ఉండాలి. గురువుపై భక్తి ఉండాలి. గురువాక్యములపై విశ్వాసము, గురు వాక్యములను నెరవేర్చుటలో శ్రద్ధ భక్తి కలిగిఉన్న శిష్యుడు సులభంగా మాయానదిని దాటగలడు. మనం మామూలుగా ఒక నదిని దాటుటుకు పడవలో కూర్చుంటాము. పడవ నడిపే నావికుడు చాలా చాకచక్యంగా పడవని ఆవలి ఒడ్డుకు చేరుస్తాడు. మనకు ఎలాంటి శ్రమ ఉండదు. కాని నడిపేవాని మీద విశ్వాసం లేకున్న మధ్యలో భయపడి అటు ఇటు కదిలిన పడవ వూగుతుంది. పడవ వూగిన నీటిలో మునుగుతుంది., లేదా భయంతో నీటిలో దూకిన దరికి చేరటం చాలా కఠినమవుతుంది. మధ్యలోనే మునిగి పోతాము. నావికునిపై నమ్మకం ఉంటే భయం కలుగదు. కదలకుండా కూర్చుంటే సునాయాసంగా దరి చేర తాము. అలాగే గురుచరణాలలోకి వచ్చిన తరువాత గురువును పరిపూర్ణంగా విశ్వసించాలి. గురువే సర్వస్వంగా భావించాలి. గురువాక్యములే వేద వాక్య ములుగా ఆచరించాలి. గురుభక్తి వున్న అందరు గురువుపై పూర్ణవిశ్వాసం వుంచలేదు. విశ్వసించిన వారందరూ శ్రద్ధతో గురువాక్యములను నెరవేర్చలేదు. చివరకు కొద్దిమంది మాత్రమే గురుచరణాలను పట్టుకొని విడవకుండా వుండగలరు. వారే ఈ మాయానదిని సులభంగా దాటగలరు.

గురువంటే తాను మాయానదిని దాటి అందరిని దాటించువాడు. 'తీర్ణాః స్వయం భీమభవార్ణవం జనా నహేతు నాన్యానపి తారయంత్తుః' నేటి సమయపు సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ గారు తన శరణాగతికి వచ్చిన వారందరికి అభయమిచ్చి ఈ మాయానదిని దాటటానికి కావల్సిన సత్సంగ్, సేవా, స్మరణ అనే సాధనలు ఇచ్చి సంసార భయ దుఃఖాలను తొలగించుకొని ఆనందంగా జీవించే మార్గం బోధిస్తున్నారు. సహజంగానే మహాత్ములు, అవతార పురుషులు వారి శరణాగతికి వచ్చిన వారికి అభయమిచ్చి రక్షణ కలిగిస్తారు. భయం పోగొట్టటం వారి స్వభావం. వాల్మీకి రామాయణం రాముడు ఇలా ఉంటాడు.

సకృదేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే।
అభయం సర్వభూతేభ్యో దదాయ్యే తద్వ్రతం మమ।।
(వా.రా. 18/35యుద్ధ)

రాముడు లంకపై యుద్ధమునకు వస్తున్నాడని తెలిసి విభీషణుడు తన సోదరుడైన రావణుని వద్దకు వెళ్ళి సంధి చేసుకోమని ఎన్నో హిత వచనములు పలుకు తాడు. రావణుడు వాటిని వినకపోగా విభీషణుని అవమాన పరిచి పంపివేస్తాడు. విభీషణుడు లంక వదిలి, రాముని శిబిరానికి వచ్చాడు. రాముని శరణువేడుకున్నాడు. అక్కడున్న వానరోత్తములు, బలవంతులైన అంగదుడు, జాంబవంతుడు, నలుడు మొదలగువారందరూ విభీషణునికి అభయం ఇవ్వవద్దని రామునికి చెప్పారు.

ఎందుకంటే రాక్షసులు మాయలు తెలిసనవారు. వారి నిజస్వరూపం తెలుసుకొనుట కష్టము. వాని రాకలోని ఆంతర్యం మనకు తెలియదు. మన రహస్యములు తెలుసుకొనుటకు వచ్చివుండవచ్చు కాబట్టి వాన్ని బంధించుటయే మంచిదని పలికిరి. అది విని రాముడు మిత్రులారా! మీరు పలికిన రాజనీతి సరియైనదే, కాని నావద్దకు వచ్చినవారికి అభయమిచ్చి కాపాడుతానని నాప్రతిజ్ఞ. నా వద్దకు కోటి బ్రహ్మహత్యలు చేసివచ్చినా నన్ను శరణు వేడిన వారికి అభయమిచ్చెదను. నన్ను శరణు పొందిన వారికి కోటిజన్మల పాపాలు నశించును.

ఆనయైనం హరిశ్రేష్ఠ దత్త మస్యా అభయంమమ।।
విభీషణోవా సుగ్రీవ యది వా రావణః స్వయమ్ ।
(వారా 18-36)

'సుగ్రీవా విభీషణుని తీసుకురమ్ము' విభీషనుడే కాదు స్వయంగా ఆ రావణుడే వచ్చినా వానికి కూడా అభయమిచ్చెదను. అని పలికెను. అవతార పురుషులు ఎవరు శరణాగతికి వచ్చినా వారికి అభయమిచ్చి కాపాడతారు. నేటి అవతార పురుషులైన సమయపు సద్గురువు బాబా హరదేవ్‌జీ మహారాజ్‌గారు. తన శఱణాగతికి వచ్చిన వారికి అభయమిచ్చి, పరమ పిత పరమాత్మ ప్రాప్తిని కలిగించి, సంసార చింతనలు తొలగించి, పరమాత్మ చింతన కలిగించి, పరమాత్మ మార్గంలో నడిపిస్తూ పరమానంద ప్రాప్తిని కలిగిస్తున్నారు. ఆదిశంకరులు అంటారు. 'త్రిజగతి సజ్జన సంగతి రేకా భవతి భవార్నవ తరునే నౌకా' ఈ మూడు లోకాలలో సజ్జన సాంగతయే నిన్ను సంసార సాగరమును దాటించే నావ. ఇది సద్గురు కృపతోనే లభిస్తుంది. గురుభక్తి, గురుపై పూర్ణ విశ్వాసం గురు కార్యం శ్రద్ధతో చేస్తూ ఎవరు ఈ నావలో కూర్చున్నా సునాయాసంగా, సులభంగా, ఎలాంటి శ్రమ లేకుండా గురువు మాయానదిని దాటిస్తాడు. కాబట్టి సద్గురు చరణాలు విడవకుండా గురువుపై పూర్ణ విశ్వాసముంచి భవసాగరాన్ని ఆనందంగా దాటుదాం.

పరమాత్మ శాశ్వత సత్యం. పరమాత్మ వాతావరణం, దేశం, పర్వతం లేదా ఎడారి కాదు. పరమాత్మ సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు లేదా భూమి కాదు. పరమాత్మ హిందువు, ముస్లిమ్, సిఖ్ఖు, క్రైస్తవుడు, బ్రాహ్మనుడు, క్షత్రియుడు, వైశ్యుడు, హరిజనుడు కాదు. పరమాత్మ వీటన్నిటికంటే భిన్నంగా ఉండేవాడు

– సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ

ఆధ్యాత్మిక గీతం

- బడిపట్ల రత్నాకర్, విశాఖపట్నం -41

జై సాధు జై సత్సంగ్ జై సాధు జై - ॥2॥
గురుని మాట విన్నవారి బ్రతుకు పుణ్యము
గురుని బాట పోవువారి జన్మ ధన్యము
హరిని ఎరుకపరచే గురునికి కోటి వందనం
బ్రతుకు శుద్ధి చేసే సభకు జయము పలుకుము ॥జై సాధు జై॥

వినెను నరేంద్రుడు తన గురుమాట
ఆయెను బ్రతుకున స్వామి వివేక - ఆ ॥2॥
లోకానికి వెలుగువంటి బోధ చేసెను
పలికెను ఇది అంతా నా గురుని లీల ॥జై సాధు జై॥

వినెను కబీరు తన గురుమాట
ఆయెను బ్రతుకున భక్త కబీరా - ఆ ॥2॥
లోకానికి సత్బోధ కబీరు కవితలు
పలికెను ఇది అంతా నా గురుని లీల ॥జై సాధు జై॥

వినెను మీరా తన గురుమాట
పాడెను దొరికే రామ రత్నపు మూట॥2॥
లోకానికి ఆదర్శం మీరా జీవితం
పలికెను ఇది అంతా నా గురుని లీల ॥జై సాధు జై॥

భాగ్యము హరదేవుని చరణం పదిలం
రాయి కూడా రత్నమాయె లీలా ధామం ॥2॥
చేదు జీవితాలు ఆయె తీయ తీయనా
తలచమోయి నిత్యం గురుని లీల ॥జై సాధు జై॥

(పరుస - హిందీ సినిమా - సిల్‌సిలా, 'దేఖ్ ఏక్ ఖ్వాబ్ మే")

కవిత

- లక్ష్మీ శేఖర్, విశాఖపట్నం

ఢిల్లీలో వెలసిన ఒక "దివ్యరూపం"
నమ్మిన వారికి మార్గం చూపించే "ఆశాదీపం"
చీకట్లో నడిచేవారికి వెలుగునిచ్చే "దీపం"
అజ్ఞానులకు దారి చూపించే "జ్ఞానదీపం"
మనందరి హృదయాలలో నిలిచిన 'గురునిరూపం"
అన్ని హృదయాలను పండించిన "హరదేవుని రూపం"
ఈయన జాడ ఎరుగని వారి జీవితం "శూన్యం"
ఈయన జాడ ఎరిగిన వారి జీవితం "ధన్యం"
లక్ష్మీదాసి ప్రసన్నం! ధన్యవాదం ధన్యవాదం!
మోడువారిన నా జీవితం సస్యశ్యామలం!

కవిత

- శ్రీవిద్య, భీమవరం

సాంగత్యానికి వచ్చాను కాని, బయటే కాసేపు గడిపాను
ముందే వచ్చి కూర్చుంటే నా ప్రచారం జరగదనుకున్నాను

అందుకే ఆలస్యం చేశాను, కొంచెం సమయం గడిచాక వచ్చాను, సెక్రటరీని చూశాను

సెక్రటరీ నన్ను చూసినవ్వెవారు, కాని అవకాశం వేరేవారికి ఇచ్చేవారు
సెక్రటరీని చూస్తే వచ్చేది నవ్వు, కాని వేరేవారిని పిలిస్తే గుండెలో మనేది జివ్వు

మాటరానివారు పాడుతున్నారు పాట, కాని నేను అనుకుంటున్నాను నా పేరు ఎప్పుడట?

సమయం గడిచింది మంగళాచరణం పాడారు,
కాని నాకుమాత్రం సెక్రటరీ కళ్ళముందు కదిలారు...

పీఠం మీద మహాత్ములు అద్భుతంగా చెబుతున్నా
నేను మాత్రం సాంగత్యానికి ఎందుకు వచ్చానని అనుకున్నా

సాంగత్యం అవ్వగానే వచ్చాను ఇంటికి,కాని సెక్రటరీ మాత్రం కనబడుతున్నారు కంటికి
ఇంటికి వచ్చాను, కొంచమే తిన్నాను, కలత నిద్రలో జారుకున్నాను.

కాని నిద్రలో జరిగింది ఒక చమత్కారం కలలో కనిపించింది గురు అవతారం
మహాత్మా నీ పేరు రాలేదని పడుతున్నావా బాధా, అయితే నీవు నిరంకారివి కాదా?

ఇతరులకు వినిపించడమే కాదు భక్తి, నేను లేకుండా నీకు లేదు ఆ శక్తి
గురువు నన్ను మహాత్మా అనేసరికి పులకించిపోయాను,

కాని సిగ్గుతో తల దించుకున్నాను, గురువాణి విన్నాను తప్ప, తెలుసుకున్నాను.
ఎవరు చెప్పాలి, ఎవరు పాడాలి, ఎవరు మాట్లాడాలని నిర్ణయించేది లేదు

మన చేతిలో అది జరిగేది కేవలం గురుకృపతో
ఈ సంసారం ఒక మిథ్య సాంగత్యం అనేది మన పరిస్థితి కాదు
మన మనస్థితిని మార్చేదని తెలుసుకుంది దాసి శ్రీ విద్య

నమ్రత యొక్క శక్తి

-రచన :దినేష్ దర్పణ్

ఒకసారి ఒక నదికి తన యొక్క ప్రచండ ప్రవాహాన్ని చూసుకొని గర్వం కల్గింది. నాలో ఉన్న శక్తితో నేను రాళ్ళను, ఇళ్ళను, చెట్లను, పశువులను, మనుషులను అందరినీ నా ప్రవాహ వేగంతో ముంచెత్తగలను అని భావించి నది, చాలా గర్వంతో సముద్రునితో, "నీకోసం ఏది తీసుకుని రాను?" చెట్లా, చేమలా, ఇళ్లా, పశువులా, మనుషులా ఎవరు కావాలో చెప్పు. వాటిని భూమినుండి పెకలించుకొని తీసుకొని వస్తాను అంది.

నది గర్వంతో విర్రవీగుతోందని సముద్రునికి అర్థమయ్యింది. నీవు నా గురించి, కొన్ని గడ్డిపరకలను తీసుకునిరా, అని సముద్రం అంది.

సముద్రం యొక్క మాటలకు నది ఓస్ అంతేనా ఇప్పుడే తెస్తాను అని పలికినది. తన ప్రవాహ దిశను ఆ వైపుగా మళ్లించింది. కాని గడ్డిని పెకిలించలేకపోయింది. నది ఎన్నో సార్లు ప్రయత్నించినా, ఏమీ ప్రయోజనం లేకపోయింది. ఆఖరికి విసుగెత్తి సముద్రం దగ్గరికి వచ్చి, నేను ఇళ్లు, చెట్లు, జీవజంతువులు అన్నింటిని ప్రవాహ వేగంతో కొట్టుకుపోయేట్టు చేయగలను. కాని గడ్డి పరకలను మాత్రం తీసుకుని రాలేను. నేను ఎప్పుడు గడ్డిపరకలనుపెకిలించడానికిప్రయత్నించినా అవి కిందకు వంగిపోతున్నాయి. కాని వాటి మీదుగా ప్రయాణించి వెనుకకు మళ్లుతున్నాను.

సముద్రం నది చెప్పినదంతా విని కొంతసేపు ఆలోచించి నవ్వుతూ, రాళ్లు, చెట్లు లాంటివి దృఢమైన వాటినిసులభంగా పెకిలించవచ్చు. కాని గడ్డిపరకలా నమ్రతను నేర్చుకొని ఉంటే వారిని ఎంతటివేగవంతమైన ప్రవాహం కూడా ఏమీ చేయలేదు.

నది సముద్రం యొక్క మాటలను నింపాదిగా విని, అర్థం చేసుకొంది. అంతా అర్థం అయ్యాక నది యొక్క గర్వం పటాపంచలై పోయింది.

- అనువాదం :కె. సుశీలారాణి, హైదారాబాద్

హే జగన్నాథా! నేను ధనము, వైభవము, కామినీ, కాంచన మరియు పాండిత్యము కోరటం లేదు. హే పరమేశ్వరా, నీ ఎడల జన్మజన్మాంతరాలు నాకు నిష్కామభక్తి వుండుగాక! ఇదే నా కోరిక.

- చైతన్య మహాప్రభు

తోటూర గ్రామం వార్తావిశేషాలు

-అప్పారావు, బిర్లంగి

తోటూర గ్రామంలో సత్‌సంగం జరిగింది. శ్రీరాజేశ్వర్ స్వామిజీగారి అధ్యక్షతలో దగ్గర కొన్ని ఊళ్ళ నుండి మహాపురుషులు మరియు సజ్జనులు పాల్గొన్నారు. సత్సంగంలో కనీసం 200 మంది మహాపురుషులు పాల్గొన్నారు. తోటూర గ్రామానికి చెందిన సరపంచ్ మరియు ఇచ్చాపురం మండలం మాజీ ఎమ్.పి.టి.సి. పేరు శ్రీమతి ఏకాంబరి గారు సర్వదా సర్పంచి శ్రీ మాంగి గోపాల్‌రెడ్డి గారు పాల్గొన్నారు.

వార్తా విశేషాలు - నిరంకారీ ఇంటర్నేషనల్ సమాగం



తునిలో మిని సమాగం

- గన్నెం రాజు, వమ్మవరం

ది.26.7.12 గురువారం ఉ॥ 10.30 నుండి మధ్యాహ్నం 1.15 వరకు తూర్పుగోదావరి జిల్లా తుని పట్నంలో లఘు సంత్‌సమాగం జరిగింది. విశేషమేమంటే తునిలో ఇదే మొట్టమొదటి సత్సంగము. ఇంతకు మునుపెన్నడూ సత్సంగంలో గాని, మినీసమాగం గాని జరిగిన దాఖలాలు లేవు.

మరొక విశేష మేమనగా ఇది తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఉన్నప్పటికీ విశాఖపట్నం ప్రముఖులు గోపీగారి అధ్వర్యంలో జరిగి మహాపురుషులు సుమారు 200 మంది విశాఖ, అనకాపల్లి, కశింకోట, వమ్మవరం, పాచిలివాని పాలెం (చోడవరం శాఖ) ప్రాంతాల నుండి హాజరు కాగా కేవలం ముగ్గురు మహాపురుషులు (ముఖ్యులు శ్రీ దాసరి రామకృష్ణ గారితో సహా) కాకినాడ నుండి మాత్రమే హాజరయ్యారు. తుని దరి శ్రీమతి పెద్దింటి సుబ్బాయమ్మ వెలంపేట, గారి సంధానంతో తాండవనది ఒడ్డున క్రిష్ణమందిరం ప్రాంగణమునందు జరుగుట మరొక విశేషం.

క్రిష్ణమందిర పూజారి ఆచార్యులు మాట్లాడుతూ భక్తిలో వివిధ స్థాయిల్లో ఉన్నావని, విగ్రహారాధన వాటిలో మొదటిస్థాయి (మెట్టు) అని సద్గురువు ద్వారా బ్రహ్మజ్ఞానమునొంది బ్రహ్మతత్వమునకు అనుభవపూర్వకంగా తెలుసుకొని అంతటా వ్యాపించియున్న నిరాకార పరమాత్మను అనుక్షణం గురైరిగి స్మరించుట తుది మెట్టని అటువంటి స్థితికి చేరిన నిరంకారీ భక్తులు ధన్యులని. ఈ సత్యసందేశాన్ని ఇలా సత్సంగము ద్వారా తమ క్రిష్ణ మందిర ప్రాంగణమును ఎంచుకొని అందించుట తనకు గర్వంగా వున్నదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పి.ఎస్.ఎన్. రాజుగారు నిర్వహించగా పి.వి.రావుగారు అధ్యక్షత వహించారు. దీన్ని ప్రింట్ మరియు టి.వి. కవర్ చేశారు. పేపర్ క్లిపింగ్ సంలఘ్నం.



మానవతా విలువలతో జీవించాలి

భక్తులకు దైవసందేశం అందిస్తున్న దృశ్యం

తునిటౌన్, మేజర్‌న్యూస్ : దేవుడు ప్రసాదించిన మానవ జన్మలో ప్రతి ఒక్కరు మానవత విలువలతో జీవించా లని సంత్ నిరాంకరి మిషన్ జ్ఞాన్ ప్రచారక్ పి.వి రావు భక్తులకు సూచించారు. విశాఖపట్నానికి చెందిన స్వామిరావు పట్టణ కృష్ణని ఆలయం సమీపంలో పందలాది భక్తులకు దైవబోధనలు గురువారం వినిపిం చారు. ఎదుటివారికి మేలు చేయకపోయినా కీడు మాత్రం తలపెట్టకూడదని ఆయన అన్నారు. సమాజంలో మానవత సంఘాల ద్వారా మానవతా విలువలు ప్రతివారికి నేర్పలన్నారు. స్థానిక మిషన్ సభ్యురాలు పి.సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ దైవ బోధన కార్యక్రమానికి పలువురు ప్రముఖులుహాజరయ్యారు. వీరితో పాటు సి.హెచ్ సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

September 2012

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012-14

Local devotees in the Samagam held in Bangalore, seeking blessings of Satguru Babaji and Pujiya Mata ji

A sea of humanity listening to the Divine Discourse of Babaji in a Samagam held in Pune (Maharashtra)

Satguru Babaji being welcomed at Ras-Al-Khaimah (U.A.E.) by the ruler H.E. Shaikh Saud Bin Saqr Al Qasimi

Posted at Hyderabad. Prescribed dates 7th & 8th